



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 4 జూలై 2025 | 16 పేజీలు








# భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం..!

- ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన..
- భూ భారతి పోర్టల్ లో డేటా ఎంట్రీ..
- ఆగస్టు 15 నాటికి సమస్యలకు పరిష్కారం..??

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందుకు రైతుల నుంచి భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. అయితే వీటిని పూర్తిస్థాయిలో ఆన్ లైన్ చేసి భూ భారతితో భూ సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపనుంది. ఇప్పటికే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ దాదాపుగా పూర్తి కావొచ్చింది. ఆగస్టు 15 నాటికి రైతుల దరఖాస్తులకు పరిష్కారం చూపేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన అన్నింటినీ సానుకూలంగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. 2లో



## ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చూడండి

- పి.హెచ్.సిలో ప్రసవాలు జరిగేలా కార్యాచరణ
- అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు నాటాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని:**

విద్యార్థులకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో సాధించాల్సిన జ్ఞానం, విద్యలో నైపుణ్యాల యొక్క నిర్దిష్ట ప్రమాణాలను అందించేందుకు ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశి ంచారు. ఈ మేరకు గురువారం ఆయన రామగుండం నియోజక వర్గ పరిధి లోని పాలకుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, రామారావు పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రం, జయ్యారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, (మిగతా 2లో)

## పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

- ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య,రాయికల్**

ప్రతి పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని,అలాగే పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. రాయికల్ మండలలోని బోర్నపల్లి గ్రామ యుపిఎస్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో పరిసరాలను పరిశీలించి విద్యార్థుల యొక్క స్థితిగతులను అడిగి (మిగతా 2లో)



## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- హాస్టళ్ల పరిసరాలు, వంటగదులు, ఆహార పదార్థాల పరిశీలన
- మెనూ పాటించడంపై విద్యార్థుల నుంచి ఆరా

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలోని పలు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిరిసిల్ల మున్సి పల్ పరిధిలోని చిన్న బోనాల గురుకుల వసతి గృహం పెద్దూర్‌లోని మహా త్మాజ్యోతి భాపూలే వసతి గృహం, తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని మైనార్టీ బాలుర హాస్టల్, నేరెళ్లలోని బాలికల రెసిడెన్షియల్ విద్యాలయానికి కలెక్టర్ చేరుకొని ముందుగా (మిగతా 2లో)




# భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం..!

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

భూభారతి చట్టం ద్వారా దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహించింది. సర్వే నెంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ .ఎస్ .ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడుభూములు తదితర 30 రకాల భూ సమస్యలపై 8.27 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల వెల్లడించారు. 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించావ ఎన్నారు. ఇందులో 8,27,230 దరఖాస్తులు





వచ్చాయని ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తులను డేటా ఫార్మేట్ లో భూభారతి పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలినవాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని%ౌ% సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలన్నారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్ని ంటినీ ఒకే డాక్యుమెంట్ గా భూ భారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధి కారులకు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించవలసి వచ్చిందో అనే వివరాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు అందించాలని ఆదేశించారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్వోఆర్ చట్టం 2020 వల్ల ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజానీకానికి భూ భారతి చట్టం ద్వారా విముక్తి కల్పిస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. కింది నుంచి పై స్థాయి వరకు మొత్తం రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక ఎజెండాగా తీసుకొని సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చూడండి

*(మొదటి పేజి తరువాయి)*

ఎస్సీ సంక్షేమ హాస్టల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుట్నూరు గ్రామంలో ఉన్న కేజీబీవీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయం, కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనీఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లా డుతూ ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణా లు అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పని చేయాలని సూచించారు. రాబోయే మార్చి నాటికి ప్రతి ప్రాథమిక విద్యార్థి చదవడం, రాయడం , చదివింది అర్థం చేసుకోవడం, బేసిక్ మ్యాథ్స్ చేసేలా తయారు చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మండలంలో పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి ఎం.పి.యూ.పి.ఎస్ లో అదనపు వాష్ బేసిన్, ఇంటర్ లాకింగ్ టైల్స్ వేయాలని, జయ్యారం జడ్పిహెచ్ఎస్ లో గ్రౌండ్ లెవెలింగ్, స్టేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని చెప్పారు. జయ్యారం ఎస్సి హస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్నూరు లో మంజూరు చేసిన నిధు లతో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికా



ులను ఆదేశించారు.. ఎస్సీ హస్టల్ అదనపు డార్మటరీ, డైనింగ్ హాల్ త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. జయ్యారం గ్రామ పంచాయతీ తాత్కాలికంగా పాఠశాలలోని అదనపు తరగతిలోకి మార్చాలని, కేజీబీవీ పుట్నూరు లో అదనపు డ్రైనేజీ లైన్, లైటింగ్ , సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని, 400 నుంచి 600 చదరపు గజాల లోపు ఇంటి నిర్మాణం ఉండాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు సకాలంలో పేమెంట్ జరిగేలా చూడాలని అన్నారు. పుట్నూరు పి.హెచ్.సి లో సాధారణ ప్రసవాలు జరగాలని అన్నారు. గర్భిణీ మహిళలను 100 శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, ఎన్.సి.డి సర్వే పక్కగా నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించాలని, డయాగ్నొస్టిక్ హబ్ వద్ద వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు రోగుల నుంచి శాంపిల్స్ సేకరణ, తరలింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. అయూష్ విభాగంలో వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీజనల్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. పి.హెచ్.సి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు కు ప్రతి మండల అగ్రికల్చర్ పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు సాగు జరగాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం పనులు వేగవంతం చేయాలని అన్నారు. రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ లో ఎత్తైన మొక్కలు నాటాలని అన్నారు. మండలంలోని నీటిపారుదల కాలువలలో సెంటు తొలగింపు పనులు పూర్తి చేయాలని అన్నారు. మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పుట్నూరు లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థితిగతుల పై నివేదిక అందించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో రామ్మోహన్ చారి, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, ఎంఈఓ విమల, హౌసింగ్ డీఈ దస్తగిరి, ఏఈ పంచాయతీ రాజ్ రుషి కేష్, సుదర్శన్, వైద్య అధికారులు డాక్టర్ సాయి సూర్య, కేజీబీవీ ప్రత్యేక అధికారి డి.స్వరూప ఇతర అధికారులు ఉన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం

**సూర్య, హుజురాబాద్**

ఇంటర్ చదువుకునే ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి విద్యార్థులకు హుజురాబాద్ ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహంలో హాస్టల్ సౌకర్యం కలదని, అర్హులైన ఇంటర్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ లోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహ%శీ%లో 170 సీట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ ఖాళీలలో ఎస్సీ విద్యార్థులకు 138 సీట్లు, ఎస్టీ విద్యార్థులకు 9 సీట్లు, బిసి విద్యార్థులకు 20 సీట్లు, ఓసి విద్యార్థులకు 3 సీట్లు కేటాయిస్తామని అన్నారు. అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన వసతి సౌకర్యాలతో కూడిన విద్యను పొందాలని ఆయన కోరారు. విద్యార్థులకు అత్యాధునిక సౌకర్యాలు ఈ వసతి గృహం విద్యార్థులకు కల్పించడం జరిగిందన్నారు. ఆశ్రయం కల్పించడమే కాకుండా వారి చదువుకు, వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడే అనేక సౌకర్యాలను అందిస్తోందని తెలిపారు. హాస్టల్ లో గీజర్ సౌకర్యం అందుబాటులో ఉండటంతో పాటు విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేడి నీటిని పొందవచ్చునని, పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారానికి ఆరు కోడిగుడ్లు, ఆరు అరటిపండ్లను అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు వారానికి రెండుసార్లు చికెన్, నెలకు రెండుసార్లు మటన్



అందిస్తున్నామని అన్నారు. ఆధునిక విద్యకు అవసరమైన కంప్యూటర్ సౌకర్యం వసతి గృహంలో ఏర్పాటు చేయబడిందని తెలిపారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులు, పరిశోధనలు, ఆన్ లైన్ తరగతుల కోసం దీనిని ఉపయోగించుకోవచ్చు అన్నారు. విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలుగా లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉంచబడ్డాయని అన్నారు. విద్యార్థుల వ్యక్తిగత ఖర్చుల కోసం నెలకు రూ. 500 పాకెట్ మనీని నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లలోకి జమచేసే సౌకర్యం ఉండటం విశేషం అన్నారు. ఆసక్తి కలిగిన వారు 9603880421 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

# పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

*(మొదటి పేజి తరువాయి)*

తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశు భ్రతను పాటించాలని,తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని,శుభ్రంగా ఉంచాలని,అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని,వంట సరుకులలో ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని అధికారులకు.కు సూచించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు.పాఠశాలలోని బోధించే ఉపాధ్యాయుల విధానము,విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట రాయికల్ మండల ఎంపీడీవో చిరంజీవి,ఎమ్మార్వో నాగార్జున,ఈ ఆర్ ఓ లక్ష్మణ్ రావు,ఎంపీఓ సుష్మ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*(మొదటి పేజి తరువాయి)*

ఆయా హాస్టళ్ల పరిసరాలు, కిచెన్, నిలువ చేసిన ఆహార పదార్థాలు, పండ్లు తదితరులు తనిఖీ చేశారు. మండేపల్లిలోని మైనార్టీ బాలుర వసతి గృహంలో సౌకర్యాలు సరిపడా లేకపోవడంతో వారికి కేంద్రీయ విద్యాల యానికి సంబంధించిన గత భవనాన్ని వినియోగించాలని సూచించారు. పెద్దూర్, మండేపల్లిలోని ఆర్ఓ ప్లాంట్లు రెండు రోజుల్లో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.తాజా, నాణ్యమైన కూరగాయలు, పండ్లు నిత్యం అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని ఆదేశించారు. హాస్టల్ ఆవరణ వంట గదులు తదితర పరిసరాలు కచ్చితంగా పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత కోసం మున్సిపల్, అలాగే పంచాయతీ అధికారులతో చేయించాలని సూచించారు. విద్యాలయాల్లో సంక్షేమ వసతి గృహాల్లో ఎంతమంది విద్యార్థులు ఉండవచ్చు ప్రస్తుతం ఎందరున్నారో ఆరా తీశారు. వారికి సరిపడా టాయిలెట్లు, బెడ్స్, డెస్క్ లు ఉన్నాయని ఆ విద్యాసంస్థల బాధ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయా హాస్టళ్లలో రోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు.ఏమైనా సామగ్రి అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళా సంక్షేమ వసతి గృహాల్లో అందరూ మహిళా సిబ్బంది ఉండాలని, అలాగే పురుషుల సంక్షేమ వసతి గృహాల్లో పురుషులే ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు విద్యాలయాల్లో హాస్టల్లో పనిచేసే సిబ్బంది అంతా స్థానికంగానే ఉండాలని ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, ఆహార పదార్థాలు నిల్వ చేసే స్టోర్ రూమ్ లలోకి కీటకాలు, ఈగలు, దోమలు రాకుండా ఎలక్ట్రిక్ మిషన్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, డి. పి.ఆర్. ఓ.వి.శ్రీధర్, ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు.

## తప్పు లేకున్నా ఉద్దేశ పూర్వకంగా ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కమిషనర్ సమ్మయ్య టెండర్ విషయంలో ఎలాంటి తప్పు లేకున్నా ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదు చేశారని బిజెపి నాయకులు కుందనపల్లి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని దమ్మక్కపేటలో పైప్ లైన్ నిర్మాణంలో జరిగిన జాప్యం గురించి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఇట్టి ఫిర్యాదును తాను వెనక్కి తీసుకుంటున్నట్టు వెల్లడించారు. అధికారులకు ఫిర్యాదు చేసే విధంగా కొంత మంది ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. వాస్తవానికి అధికారులు, వారికి సంబంధించిన బంధువులు అభివృద్ధి పనుల కాంట్రాక్టులు చేయడానికి వీలులేదని, ప్రభుత్వ నిబంధనలు సూచిస్తున్నాయని తెలిపారు. కానీ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉన్న రొడ్డ యాదగిరి కుమారుడు భరద్వాజ్ కాంట్రాక్టు పనులు చేయడం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణ చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల జరిగిన పరిణామాల్లో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య చేసిన తప్పేమి లేదని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గ్రహించాలని కోరారు.





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 4 జూలై 2025 

# పెట్టుబడిదారుల ప్రయోజనమే బిజెపి లక్ష్యం

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్. వి. రమ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తుందని దీనిని నిరసిస్తూ ఈ నెల 9న దిశ వార్త సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్.వి.రమ అన్నారు. సిరిసిల్లలోని అమృత్ లాల్ శుక్లా కార్మిక భవనంలో సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్.వి.రమ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈనెల 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రం,బుక్ లెట్ లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ కట్టు బానిసలు చేసే విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులనుకాలరాస్తూ వారి హక్కులను అరించి వేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాలలో పని చేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ జూలై 9న సిరిసిల్ల ఆర్డిఓ ఆఫీస్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు వేలాది మంది కార్మికులతో భారీ ర్యాలీ, ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఉదయం 10 గంటలకు సిరిసిల్ల ఆర్డిఓ ఆఫీస్ వద్దకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ గుర్రం అశోక్, అన్నల్దాస్ గణేష్,సూరం పద్మ,జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్ చంద్ర,గీస బిక్షపతి, నక్క దేవదాస్,దాసరి రూప, సావనపల్లి రాములు, కోలా శ్రీనివాస్,జిందం కమలాకర్, ఒగ్గు గణేష్,భారతి, చంద్రకళ, జయశీల, లత, ప్రభాకర్,నర్సయ్య, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మ నిర్భర్ సంఘాతన్ అవార్డుకు
# ఇల్లంతకుంట ఆదర్శ మండల సమాఖ్య ఎంపిక

**- ఉత్తమ సేవలందిస్తున్న మండల ఆదర్శ సమాఖ్యకు జాతీయస్థాయి అవార్డు**
**- ఆగస్టు 15న దేశ రాజధానికి రావాలని ఆహ్వానం**
**- అభినందించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**సూర్య, ఇల్లంతకుంట**

స్వయం సహాయక సంఘాలకు విశిష్ట సేవలందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య జాతీయస్థాయి అవార్డుకు ఎంపికైంది. వచ్చే ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలో నిర్వహించనున్న అవార్డుల ప్రధాన ఉత్సవానికి రావాల్సిందిగా బుధవారం ఆహ్వానం అందించింది. జిల్లాలోని మండల సమాఖ్య జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక అవడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా అభినందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటలోని ఆదర్శ మండల సమాఖ్య ఎస్హెచ్జి స్వయం సహాయక సభ్యులకు సేవలందిస్తోంది. ఈ మండల సమాఖ్య పరిధిలో 46 విలేజ్ ఆర్గనైజేషన్(వీ ఓ)లు ఉండగా 1103 స్వయం సహాయక సంఘాలు 11వేలకు పైగా మహిళలు సభ్యులుగా వున్నారు.

**- ఆర్థిక, సామాజిక సేవలు అందిస్తూ**

ఆదర్శ మండల సమాఖ్య ఆధ్వర్యంలో గత ఐదేళ్లకు పైగా ఎస్హెచ్జి సభ్యులకు రుణాలు అందించడం వాటిని క్రమం తప్పకుండా చెల్లించేలా చూడడం సభ్యులకు భీమా కల్పించడం తదితర సేవలు అందిస్తుంది. ఎస్హెచ్జీ సభ్యులు వివిధ వ్యాపారాల్లో రాణించేలా నిరంతరం శిక్షణ, సలహాలు అందిస్తున్నారు. అలాగే సామాజిక బాధ్యత కింద అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, నీటి వనరుల సంరక్షణ ప్లాస్టిక్ వినియోగించవద్దని, సైబర్ మోసాలకు గురి కావద్దని తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు జీవనోపాదులు పెంచే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

**- 22 సీఎల్ఎఫ్‌లు ఎంపిక**

దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలందిస్తున్న మండల సమాఖ్యలకు అవార్డులు అందించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమాఖ్యల పనితీరును పరిశీలించారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌లో భాగంగా ఉత్తమ సేవలు అందిస్తున్న మండల సమాఖ్యలను గుర్తించి ఆత్మ నిర్భర్ సంఘాతన్ అవార్డు 2024 ప్రధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి 22 మహిళా సంఘాలను ఎంపిక చేసింది. అవార్డులకు దేశంలోని ఆరు రీజియన్ల పరిధిలో 22 క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లు (సీఎల్ఎఫ్)లు ఎంపిక కాగా.. సదరన్ రీజియన్ కింద రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లం తకుంట మండల ఆదర్శ సమాఖ్య రెండో స్థానం లో నిలిచి ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖకు లేఖ అందింది. రానున్న ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోట వద్ద నిర్వహించనున్న అవార్డుల ప్రదాన ఉత్సవానికి రావలసిందిగా ఆహ్వానం అందింది. ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అక్కడికి వెళ్లి అవార్డును స్వీకరించనున్నారు.

**- కలెక్టర్ అభినందనలు**

ఇల్లంతకుంట మండలం ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలందించి జాతీయస్థాయి అవార్డుకు ఎంపికవడంతో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శేషాద్రి, అలాగే మండల సమాఖ్య బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా అభినందించారు. దీనికి కృషి చేసిన సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

## తడగొండలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ...

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేదకు ప్రతి పథకం అందే విధంగా అమలు చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ ప్యాకేజీని సద్వినియోగం చేసుకోండి...

**- మేనేజర్ ఏ. ప్రకాశ రావు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



యాదగిరిగుట్ట, స్వర్ణ గిరి స్పెషల్ టూర్ ప్యాకేజీలో భాగంగా మూడో బస్సును సిరిసిల్ల డిపో మేనేజర్ ఏ.ప్రకాశ రావు గురువారం రోజున ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఇంతకు ముందు టూర్ ప్యాకేజీలో ప్రయాణించినటువంటి వారు చిలుకూరు బాలాజీ,భద్రాచలం,పంచరామాలు లాంటి ప్రదేశాలకి సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు. వారి విజ్ఞప్తులను పరిశీలిస్తామని, సిరిసిల్ల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ,టూర్ ప్యాకేజీలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్టీసీ అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఐ వర్జిలాల్, టిఐ3 బాపురెడ్డి,టిటిపి చైర్మన్ రామ్ రెడ్డి ఉద్యోగులు పాల్గొన్నారు.

## కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం లభ్యం

**సూర్య రుద్రంగి**




రుద్రంగి మండల కేంద్రంలో పల్లె పకృతివనం సమీపంలో అటవీప్రాంతంలో కుళ్లిపోయిన స్థితిలో ఉన్న గుర్తుతెలియన వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో పల్లె పకృతివనం సమీపంలో అటవీప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకొని మృతిచెందగా, గొర్లకాపరులు చూసి పోలీసులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి పోలీస్ సిబ్బందితో కలిసి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం ఆడ, మగన గుర్తించే పరిస్థితి లేకుండా కుళ్లిపోయిన స్థితిలో ఉందన్నారు. ఫోరెన్సిక్ నిపుణులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నమని ఫోరెన్సిక్ నివేదిక అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ లాడ్జి సీజ్

**- ఏఎస్పి శేషాద్రిని రెడ్డి**

**సూర్య, వేములవాడ**



OFFICE OF THE MUNICIPAL COUNCIL, VEMULAWADA
DISTRICT:RAJANNA SIRCILLA

TO WHOMSOEVER IT MAY CONCERN

G1/DTF/820/MCV/2025. Dt: 01-07-2025

Sub: Vemulawada Municipality - Town Planning Section - representation from office of the Asst. Superintendent of police to seize the S.R.R private lodge situated at opposite Nandhishwara choultri Vemulawada town- Requested to make it convenient to attend - Regarding

Ref: 1. A letter from office of the Asst. Superintendent of police Cr. No.49/2025
2.Cr. No.49/2025 U/s.137 (2), 64 (2) (m), 65 (1), 88 r/w 49 BNS & Sec.5 (1) r/w 6 (1), 17 of POCSO Act-2012 and Sections 3 (1) (w) (i), (ii), 3 (2) (V) of SC/STS (POA) Amendment Act-2015 of PS Rudrangi.
4. Letter addressed to District Task Force and Kothapalli Sai @ Sai Charan S/o Late Ashok 01-07-2025
-ooOoo-

With regard to the above subject and reference cited, Asst. Superintendent of police, Vemulawada has submitted a representation to Commissioner, Vemulawada Municipality stating that the accused Kothapalli Sai @ Sai Charan S/o Late Ashok, 23 yrs, Caste: Goud (BC-B), Occ: lease holder of Sri Rajarajeshwara Private lodge (S.R.R) at Vemulawada, native of H.No.3-10, Arepalli, (v) Kothapalli Mandal of Karimangar district, residing at H.No. 1-2-14/5, S.R.R private lodge, Jathara Ground area, Vemulawada Town & Mandal has been taken a building bearing house No. 1-2-14/5, from it's owner as lease basis situated at opposite Nandhishwara Choultri, Vemulawada town in the name and style of S.R.R private lodge. But the above said lease holder indulging unlawful and illegal activities by giving rooms to the minors, vagabonds and unknown persons without taking nor verifying their identity and not maintaining proper records, resulting a criminal case registered vide reference cited above and he was arrested on 30.05.2025 and presently lodged in district prison, Karimnagar.and further requested to seize the above said SRR private lodge Vemulawada town to curb illegal and unlawful offences.

Therefore, Letters had been addressed to District Task Force, Vemulawada i.e., Deputy Superintendent of Police, Vemulawada, the Revenue Division Officer, Vemulawada, to the District Fire Officer, Vemulawada.

వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ ఏరియాలో నందీశ్వర కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న ప్రైవేట్ లాడ్జిలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, అట్టి లాడ్జిని సీజ్ చేసినట్లు ఏఎస్పి శేషాద్రిని రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయి చరణ్ అను వ్యక్తి శ్రీ రాజరాజేశ్వర ప్రైవేట్ లాడ్జిలు నడుపుతూ గత కొద్ది రోజులుగా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని, ఎటువంటి సరియైన ధృవ పత్రాలు లేకుండా అధిక డబ్బులకు ఆశపడి కిరాయిలకు ఇస్తున్నాడని, ఈ క్రమంలో గత కొద్ది రోజుల క్రితం తప్పుడు ధ్రువ పత్రాలు చూపి ఒక మైనర్ అమ్మాయిని అట్టి లాడ్జికి తీసుకురాగా, అట్టి గుర్తింపు పత్రాలు సరిగా చూడకుండా వారికి రూమ్ కిరాయికి ఇవ్వగా, తదుపరి ఇట్టి విషయంలో రుద్రంగి పోలీస్ స్టేషన్ నందు పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు అయినదని తెలిపారు. పై అధికారుల ఉత్తరుల మేరకు అట్టి లార్జును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవం...

**- ప్రధానోపాధ్యాయులు వెంగళ శ్రీనివాస్**

**సూర్య వీర్నపల్లి**



గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ ప్రత్యా మ్నాయల్ని పెంచుకో వాలని సూచించారు. ప్రజలకు, తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే కష్టాలను చెప్తూ, పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ప్రేమ్ సాగర్, సుల్తాన్ శ్రీనివాస్, మంజుల, కవిత, రవి నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య మేడిపల్లి/భీమారం**

మేడిపల్లి భీమారం రెండు మండలాలలో గురువారం రోజు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఒడాడ్ గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. మండలంలోని గోవిందారం, మన్నెగూడెం, భీమారం గ్రామాలలో 36 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకటరావుపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో డిపి నిధులతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. మేడిపల్లి మండల కేంద్రంలో పది లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి



చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత టీఆర్ఎస్ ప్రభుత్వము అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ గత ప్రభుత్వ పథకాలను నూతన పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. గోవిందారం గ్రామంలో ఊర చెరువులోకి సూరమ్మ ప్రాజెక్టు నుండి నీటిని తీసుకు వచ్చే విధంగా పైప్ లైన్ నిర్మాణము చేపడతామని అన్నారు. అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం రెండు మండలాల తహసిల్దార్లు మునీందర్, రవి కిరణ్‌లు, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ్ వినోద్ కుమార్, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఆస్పత్రుల్లో రోగులకు డైట్ ఫుడ్ అందించాలి - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య, రాయికల్**

సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు,వైద్యులు జాగ్రత్తలు తీసుకోవాలని,ఆస్పత్రుల్లో రోగులకు డైట్ ఫుడ్ అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.రాయికల్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంని తనిఖీ చేసి,ఓ పి. సేవలు, ఐపీ సేవలు,రికార్డ్స్,ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసిలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకు



న్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని అధికారులను ఆదేశించారు.రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రుల్లో రోగులకు డైట్ ఫుడ్ అందించాలని, పాలు,ఇడ్లీ, బ్రెడ్,ఫ్రూట్స్, పోషక ఆహార పదార్థాలు అందించాలని,ముందస్తు వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ,మలేరియా వ్యాప్తి చెందకుండ,ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, వైద్యులు శశికాంత్ రెడ్డి, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### టాటా కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ట్రస్ట్‌తో

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవగాహన ఒప్పందం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు టాటా కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ట్రస్ట్ వారి టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణ వెల్లడించారు.ఈ ఏం. ఓ.యు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, టిఎస్‌కెసి కో-ఆర్డినేటర్ నీరజ, మెంటార్-తిరుపతి, డా.ప్రమోద్ కుమార్, చంద్రయ్య,



రహీమ్ వరప్రసాద్, వాసవి, రామచంద్రం, శ్రీలత, సంగీత, సుజాత, మల్లికార్జున, జమున, టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రతినిధి కట్కం రాజ శేఖర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అయితే ఈ ఎం.ఓ.యు. ఒప్పందం ప్రకారం కళాశాల గ్రాడ్యుయేట్స్‌కు టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ సెక్టార్‌లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ (బి.డి.ఇ)గా పని చేయుటకు కావలసిన శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు, కెరీర్ ప్లేస్ మెంట్ మార్గదర్శకత్వం అందించబడతాయని, 42 రోజుల పాటు సాగే ఈ శిక్షణకు గాను విద్యార్థులకు ఉచిత భోజన, హాస్టల్ వసతి కల్పించబడునని, ట్రైనింగ్ అనంతరం సర్టిఫికెట్ ప్రధానం చేయబడుతుందని వెల్లడించారు.

# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు.బుధవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లతను పదోన్నతి పొందిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వయోధికుల కేసుల పరిష్కారంలో హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు చేస్తున్న కృషిని అభినందించారు. వయో వృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారము చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,



జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు అ పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, దిండిగాల విఠల్,నాయిని సంజీవరావు, ఎం.డి.జాఫర్, జిల్లా, డివిజన్, మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణ చొరవతో రోగికి మెరుగైన వైద్యం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణానికి చెందిన పులి నిర్మల బ్రెయిన్ స్ట్రోక్,పక్షవాతంతో జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో గురువారం అడ్మిట్ చేశారు. వారి భర్త పులి పరశురామ్ దుబాయిలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. తన భార్య అకస్మాత్తుగా అనారోగ్యంతో ఆస్పత్రిలో జాయిన్ అయిందని తెలియగా దుబాయ్ నుండి వాట్సప్ ద్వారా ఎమ్మెల్సీ ఎల్ రమణకి తెలిపారు. ఎమ్మెల్సీ వెంటనే స్పందించి స్థానిక ఆసుపత్రి డాక్టర్‌తోనీ వెంటనే ఫోన్‌లో మాట్లాడి పేషెంట్‌కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



## జగిత్యాల పట్టణ సిఐకి సన్మానం

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్‌ను కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువతో




ఘనంగా సన్మానించారు. ప్రజలతో మమేకమై శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని సిఐ కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుడు మండలోజు ప్రసాద్, వ్యాపార వేత్త రమేష్ రెడ్డి ఉన్నారు.

## ఆర్.ఎం.పి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామానికి చెందిన నాయకులు ఆర్.ఎం.పి రఘు తండ్రి ఉప్పు లచ్చయ్య అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు.వీరి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ సర్పంచులు కోల శ్రీనివాస్,పాదం రాజు,మల్లారెడ్డి,గంగారం,నాయకులు అచ్యుత రావు తదితరులు ఉన్నారు.

## టీబి ముక్త్ భారత్‌ను విజయవంతం చేయాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్**

**సూర్య,రాయికల్**



టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.గురువారం రాయికల్ మండలంలోని అయోధ్య గ్రామంలో గల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో నిర్వహించిన శిబిరాల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో సీజన్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, జ్వర సర్వేను పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సతీష్ కుమార్, హెచ్ఇఓ సాగర్ రావు, సూపర్వైజర్లు ఇల్లెందుల శ్రీనివాస్, మన్కిడి శ్రీనివాస్, ఎంఎల్ హెచ్‌పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

శుక్రవారం 4 జూలై 2025 5


# ప్రజాధనం వృధా కోసమే రింగ్ రోడ్డు నిర్మాణ పనులు

- రూ.300కోట్లతో నిర్మించే రింగ్‌రోడ్‌తో ప్రజలకు ఉపయోగం లేదు
- కేవలం మంత్రి సోదరుడి వాటా కోసమే రింగ్ రోడ్ నిర్మాణం
- గ్రీన్‌ఫీల్డ్ హైవే పక్కనే రింగ్‌రోడ్డుతో ప్రయోజనం ఏంటో చెప్పాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, మంథని**

ప్రజాధనం వృధా కోసమే రింగురోడ్ నిర్మాణ పనులను మంథని ఎమ్మెల్యే చేయబోతున్నట్లు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్‌పల్లి సమీపంలో రెండు రోజుల క్రితం రింగ్ రోడ్ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేసిన స్థలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూచిరాజ్‌పల్లి సమీపంలో మంథనికి చెందిన సీవీల్ రాజుకు సంబంధించిన భూమి రియల్ ఎస్టేట్‌లో మంత్రి సోదరుడి వాటా ఉందని, ఈ రియల్ ఎస్టేట్‌ను ప్రోత్సహించేందుకే మంథని ఎమ్మెల్యే రింగ్ రోడ్‌ను తీసుకువచ్చారని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. రూ.300 కోట్లతో చేపట్టే ఈ రింగ్ రోడ్‌తో మంథని ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేదని, దీని ద్వారా మంథనికి నష్టమే జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతోందని, నియోజకవర్గంలో 38కిలోమీటర్ల మేర నిర్మాణానికి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ హైవే ద్వారా గోదావరి నది అవతలి నుంచి అడవిశ్రీరాంపూర్ దాకా వెళ్లే అవకాశం ఉందన్నారు.అయితే ఈ హైవేలో నాలుగు చోట్ల ఇంటర్ చేంజ్‌లు వస్తున్నాయని, అడవిశ్రీరాంపూర్, బేగంపేట, పుట్టపాక, పోతారంలో ఇంటర్ చేంజ్‌లు ఏర్పాటు చేస్తున్నారని, ఈ క్రమంలో రింగ్ రోడ్‌తో ప్రయోజనం ఏంటని ఆలోచన



చేయాలన్నారు. హైవే నిర్మాణం జరిగితే పెద్దపల్లి నుంచి వచ్చే వాళ్లు హైవేద్వారా గోదావరినది అవతలికి వెళ్లే అవకాశాలు ఉన్నాయని, రింగ్ రోడ్డు మాత్రం శివ్వారం వరకు మాత్రమే ఉంటుందని, మళ్లీ చెన్నూర్‌లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే 20 నుంచి 30 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని వివరించారు. కేవలం తమ్ముడి రియల్ ఎస్టేట్ దందా కోసమే ప్రభుత్వ, ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసేందుకు చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికే మంథనిలో వ్యాపారాలు సాగడం లేదని బాధపడుతున్న క్రమంలో, వచ్చే ఒక్కరిద్దరు కూడా రాకుండా పోతారని ఆయన తెలిపారు. రింగ్ రోడ్ పేరుతో వృధా చేసే రూ.300. కోట్లతో మంథనిని అద్భుతంగా తీర్చిదిద్దు కోవచ్చని, తద్వారా మంథనికి మరింత వెలుగులు వస్తాయన్నారు. కూచిరాజ్‌పల్లి నుంచి బస్‌డిపో మీదుగా రింగ్ రోడ్డు నిర్మించే అవకాశం ఉందని, తద్వార గొల్లగూడెం, బోయిన్‌పేట అభివృద్ధిలోకి వస్తాయన్నారు. కేవలం రూ.100కోట్లతో ఇంటర్నల్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే సరిపోతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా 50ఏండ్ల క్రితం నిర్మించిన అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని, అక్కడ మరో బ్రిడ్జి నిర్మిస్తే రాకపోకలు సులభతరం అవుతాయని, మంథని మండలం ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణం చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు ఉన్నా కేవలం సీవీల్ రాజు రియల్ ఎస్టేట్ భూముల కోసమే రింగ్ రోడ్ తీసుకువచ్చారని ఆయన విమర్శించారు. మేధావులైన మంథని ప్రజలు గొప్పగా ఆలోచన చేయాలని మన కళ్ల ముందే రూ.300కోట్లు ప్రజాధనం వృధా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని గ్రహించాలన్నారు. అభివృద్ధి పనుల పేరుతో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆలోచన లేకుండా చేపట్టిన అభివృద్ధి పనులపై నిలదీయాలని, సమాజానికి నాలుగో స్తంభమైన పత్రికలు సైతం ఇలాంటి విషయాలపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రేపటి భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని అన్నారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, అడ్డుకోవడం లేదని కేవలం ప్రజలకు ఉపయోగపడే రీతిలో అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష మాత్రమే తమదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వశక్తి మహిళలకు బీమాతో ధీమా...

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

స్వశక్తి సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం లోన్ బీమా, ప్రమాద బీమా సౌకర్యాన్ని వర్తింప చేస్తుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఈ పథకం క్రింద పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు మరణించిన 91 మహిళలకు కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల క్లైయిమ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వయం సహాయక మహిళా సంఘాల్లోని మహిళలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ లోన్ బీమా-ప్రమాద బీమా పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంఘాల్లోని మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద బీమా పథకం కింద నామినీ కు 10 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ సహజంగా మరణిస్తే గరిష్ఠంగా 2 లక్షల రూపాయల వరకు ఆ రుణాలు చెల్లించేలా లోన్ బీమా ఉంటుందని అన్నారు. ప్రమాదంలో ఒకవేళ మహిళకు శాశ్వత అంగవైకల్యం 50 శాతం పైగా ఏర్పడితే 5 లక్షల రూపాయల వరకు బీమా వస్తుందని కలెక్టర్ తెలిపారు.మహిళా సభ్యుల సహజ మరణాలు మంథని నియోజకవర్గం పరిధిలో 18, పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో 42, రామగుండం నియోజకవర్గ పరిధిలో 16, ధర్మారం మండల పరిధిలో 7 జరిగాయని, ప్రమాదవశాత్తు మరణాలు మంథనిలో 1, పెద్దపల్లిలో 4, రామగుండంలో 1 జరిగాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రుణాలు తీసుకున్న 85 మంది మహిళలు సహజంగా మరణిస్తే లోన్ బీమా కింద వారి రుణాలు 79 లక్షల 96 వేల 861 రూపాయలను బీమా సొమ్ముతో చెల్లించామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన 6 మహిళా సభ్యుల నామినీలకు 10 లక్షల రూపాయల చొప్పున మొత్తం 60 లక్షల రూపాయలు బీమా సొమ్ము చెల్లించామని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు సహజ ప్రమాదవశాత్తు మరణాలు కలిపి 91 మంది మహిళ సంఘ సభ్యులు మరణిస్తే వారికి లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల చెల్లింపు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.

## బురద మయమైన దారిని చదును చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, ముత్తారం**

ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో చెరువు కట్టపై ఉన్న మట్టి రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు బురద మయం కాగా గ్రామ కాంగ్రెస్ నాయకులు రహదారిని చదును చేశారు. గురువారం రోజున కాంగ్రెస్ నాయకులు చెరువు కట్టపై ట్రాక్టర్‌తో మట్టిని చదును చేయించి గ్రామస్థుల రాకపోకలకు అనువుగా ఉండేలా చేశారు. బురద మయమైన దారిని



చదును చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర మల్లయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నెతెట్ల కిరణ్, మాజీ ఎంపీటీసీ భారత లక్ష్మీ కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు బత్తుల మల్లయ్య, చెక్కల యుగంధర్ యాదవ్, ఇట్టం గట్టయ్య, వల్లెపు మొగిలి, నర్ర ఓదేలు తదితర స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో బిఎల్వోలదే కీలక పాత్ర

- పెద్దపల్లి ఆర్డీవో బి. గంగయ్య

**సూర్య, జూలపల్లి**




ఎన్నికల నిర్వహణలో బిఎల్వోలదే కీలకపాత్ర అని పెద్దపల్లి ఆర్డీవో బి.గంగయ్య అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం మండల పరిషత్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులు,సూపర్వైజర్లకు గురువారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం నుండి పోలింగ్ పూర్తి అయ్యేవరకు బిఎల్వోలు కీలక పాత్ర పోషిస్తారని అభినందించారు.ఓటు విలువను కాపాడటంలో ఎన్నికల సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎన్నికల ప్రక్రియ సజావుగా,పారదర్శకంగా సాగేందుకు ఎన్నికల సిబ్బంది, అధికారులు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. నిర్వాహక వ్యవస్థలో ప్రభావవంతంగా మార్పు తీసుకురావాలంటే, గ్రామ స్థాయి అధికారుల శ్రమే పునాదిగా ఉండాలని క్షేత్ర స్థాయిలో ఓటర్ల నమోదు ప్రక్రియ, ఎన్నికల ఏర్పాట్ల నిర్వహణ వంటి కీలక రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ రాజేందర్ రెడ్డి ఓటర్ల నమోదు విధానం,ఎన్నికల జాబితాల కచ్చితత్వం, ఎన్నికల నియమావళి, డిజిటల్ టూల్స్ వినియోగం తదితర అంశాలపై



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జక్కని స్వర్ణ,ఆర్ఐ భవాని ప్రసాద్, ఆయా గ్రామాల బిఎల్వోలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నియంత్రణకు ప్రణాళిక బద్దంగా పని చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

క్యాన్సర్ నియంత్రణకు ప్రణాళిక బద్దంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం క్యాన్సర్ స్క్రీనింగ్‌పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోహిణి ఫౌండేషన్ ద్వారా 10 గ్రామాలలో పర్యటించి 2 వేలకు పైగా ప్రజలను క్యాన్సర్ స్క్రీనింగ్ చేశామని అన్నారు. ప్రజల అలవాట్ల ఆధారంగా పరీక్షలు నిర్వహించి 104 మందికి క్యాన్సర్ గుర్తించామని, వీరిలో 90 మంది స్టేజి 3, స్టేజి 4 దశలో ఉన్నారని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ క్యాన్సర్ వల్నరబుల్ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించి అవసరమైన పరీక్షలు చేయాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ రంగంలోని క్యాన్సర్ చికిత్స అందించే ఆసుపత్రులతో కోఆర్డినేట్ చేసుకుంటూ క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని అన్నారు.30 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల వారిని ఎన్.సి.డి సర్వే లో భాగంగా నోటి క్యాన్సర్ లక్షణాలు పరిశీలించి, అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. క్యాన్సర్ రోగులకు చికిత్స అందించిన తర్వాత మళ్ళీ చెడు అలవాట్లు బారినపడకుండా కౌన్సెలింగ్ అందించాలని అన్నారు.క్యాన్సర్ కేసులు గుర్తించిన రోగులకు ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని, సరైన చికిత్స తీసుకుంటూ అలవాట్లు మార్చుకుంటే నయం చేయవచ్చని భరోసా కల్పించాలని అన్నారు. కొత్త క్యాన్సర్ కేసులు రాకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో 8 లక్షల జనాభా ఉందని, 5 వేల వరకు క్యాన్సర్ కేసులు ఉండే ఆస్కారం ఉంటుందని, వీరికి ఎటువంటి చికిత్స అందించాలి, గుర్తింపు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి జన్మదినం... మొక్కల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కుమారుడు పల్లె సాక్షిత్ రావు బుధవారం జన్మదిన



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి సాక్షి రావు తన తోటి మిత్రులకు 'మనీ ప్లాంట్' మొక్కలను అందించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ చిన్నారి ఈ మొక్కలను అందించారు.

# వాహనదారులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు
- ఇంటి నుండి బయలుదేరేటప్పుడు క్షేమంగా గమ్యాన్ని చేరుతామనే ప్రతిజ్ఞ చేసుకోండి
- రామగుండం ట్రాఫిక్ ఏసిపి చెల్పూరి శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**



వాహనదారులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం చాలా ముఖ్యమని, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడపడం, లైసెన్సులు లేకుండా నడపడం, వేగంగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని అలా చేస్తే జరిమానాలు, లైసెన్సులు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి చెల్పూరి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, వాహనానికి నంబర్ ప్లేట్ తప్పనిసరిగా అమర్చుకోవాలని, తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకుంటే వారిపై చట్టపరిధిలో క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాలను వేగంగా నడపకూడదని, ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో ప్రతి వాహనదారుడు తాను క్షేమంగా గమ్యాన్ని చేరుకోవడమే కాకుండా, తన కుటుంబ సభ్యులకు ఎటువంటి చెడు వార్త అందకూడదనే ప్రతిజ్ఞ చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆగాలని, సిగ్నల్స్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని వివరించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, మోటార్ సైకిల్ కు ఉండే సైలెన్సర్ ఇంజిన్ నుండి వచ్చే శబ్దాన్ని తగ్గించడానికి ఉపయోగపడుతుందని కానీ కొంతమంది యువత వాటిని మార్చి ఎక్కువ శబ్దం వచ్చే వాటిని వినియోగించడం ద్వారా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని చెప్పారు. వాహన తయారీదారులు సాధారణంగా అమర్చే సైలెన్సర్ లు చట్టబద్ధమైన శబ్ద పరిమితులకు లోబడి ఉంటాయని వాటికి తీసివేసి ఎక్కువ శబ్దం వచ్చే వాటిని పెట్టుకుంటే చట్టపరిధిలో చర్యలు తప్పవని ఏసిపి హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం మనందరి బాధ్యత అనే విషయాన్ని మరిచిపోవద్దని, రోడ్డు భద్రత కోసం ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ సిఐ బోనాల రాజేశ్వర్ రావు, పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్, మంచిర్యాల్ ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఎస్సైలు హరి శేఖర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే ఐజెయు మూడవ మహాసభకు మాజీ మంత్రికి ఆహ్వానం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్‌లో గురువారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజే ఐజెయు ఆహ్వాన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. మూడవ మహాసభ జులై 9న పట్టణంలోని సుమంగళి గార్డెన్‌లో జరగనుండగా జిల్లా టియుడబ్ల్యూజే ఐజెయు ఆహ్వాన కమిటీ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చీటి శ్రీనివాసరావు,బొడ్డుపల్లి అంజయ్య, అలిశెట్టి మదన్మోహన్‌తో పాటు సిరిసిల్ల వేణుగోపాల్, గడ్డల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నేత జన్మదిన వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామ్మోహన్ జన్మదినం సందర్భంగా సిరిసిల్ల పట్టణ ప్రముఖులు బిఆర్ఎస్ నాయకులు,మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, సీనియర్ నాయకులు చీటీ నరసింహారావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గజబింకర్ రాజన్నతో పాటు పెద్ద సంఖ్యలో అభిమానులు అనుచరులు బొల్లి రామ్మోహన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. సిరిసిల్ల పట్టణ మొబైల్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా బొల్లి రామ్మోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి రాయికల్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**



జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు ఆదేశాను సారము రాయికల్ మండల అధ్యక్షుడు ఆకులమహేష్ నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించారు.రాయికల్ మండల ప్రధాన కార్యదర్శిగా బండారి సాయిరాజ్ గౌడ్,ఉపాధ్యక్షులుగా మోత్కూరి శ్రీనివాస్,వట్టిమల్ల శ్రీను,ఉడుత రవీందర్, సంకోజీ మహేష్,కార్యదర్శులుగా గడ్డం సబితా, సుంకిశాల సత్తయ్య,ముడపెల్లి వేణు,నల్లాల శేఖర్, కోశాధికారీగా చింత రాజేష్,46 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆకుల మహేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆశయ సాధనకు, బిజెపి పార్టీ అభివృద్ధికి నూతన కమిటీ సహకారంతో కృషి చేస్తామని, అందరినీ కలుపుకొని పార్టీ ఆదేశానుసారం పనిచేస్తామని అన్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబుకు, ఎంపీ ధర్మపురి అరవింద్‌కు, మాజీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణకు, మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, మాజీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో కార్మికుల భిక్షాటన

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆటో కార్మికుల సమస్యలను పరిష్క రించాలంటూ బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఆటో కార్మికులు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి 420 హామీలు ఇచ్చి అరచేతులో వైకుంఠం చూపించి ఆటో కార్మికులను రోడ్డు పాలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి 18 నెలలు గడిచిన ఇంతవరకు నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు 18వేల రూపాయలు బాకీ పడ్డదని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులు జీవన ఉపాధి కోల్పోయి కుటుంబాన్ని పోషించుకోలేక ఇంటి కిరాయిలు, పిల్లల చదువులు,ఆటో ఫైనాన్స్ కట్టుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ఏర్పాటైన నుండి ఆటో కార్మికులు ఉపాధి కరువై దాదాపు 142 మంది ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని అన్నారు.ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మిక కుటుంబాలకు 25 లక్షల నష్ట పరిహారాన్ని, కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యంతో పాటు వారి సంక్షేమానికి 1000 కోట్లు కేటాయించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## దుబ్బరాజన్న ఆలయ పాలక వర్గం ఏర్పాటు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజన్న ఆలయ వర్గాన్ని ఏర్పాటు చేస్తూ ఎండోమెంట్ కమీషనర్ హైదరాబాద్ ఉత్తర్వులు జారి చేశారు.కొంద్ర రామచందర్ రెడ్డి సారంగాపూర్, వాసం శ్రీనివాస్,కొలపాక రవి, పెంబట్ల,పంగ కిష్టయ్య, పిన్నెం సత్యనారాయణ కోనాపూర్, మానుక గంగమ్మ లక్ష్మీదేవిపల్లి,రంగు శంకర్ రేచపల్లి, మతుల పురం శంకర్,చెట్ల శేఖర్, సూర సత్యనారాయణ రెడ్డి,ఉరుమండ్ల పోశాలులను నియమిస్తూ ఎండోమెంట్ కమీషనర్ ఉత్తర్వులు జారి చేశారు.ఒక సంవత్సరం పాటు పాలక మండలి నియమించినట్లు పాలక వర్గ సభ్యులు పేర్కొన్నారు.తమ నియామకానికి సహకరించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

**సూర్య,రాయికల్**



హరే కృష్ణ.. హరే కృష్ణ.. కృష్ణ కృష్ణ హరే హరే, హరే రామ.. హరే రామ.. రామ రామ హరే హరే అంటూ ఇస్కాన్ భక్తుల గోవిందా నామస్మరణ మధ్య జగన్నాథ రథయాత్ర రాయికల్ పట్టణంలో ఘనంగా జరిగింది.మెట్పల్లి-పెద్దాపూర్ శ్రీ రాధా కృష్ణ మందిర్ ఆధ్వర్యంలో చేపట్టిన జగన్నాథ రథయాత్ర రాయికల్ పట్టణంలో పుర వీధుల గుండా కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నగర సంకీర్తన,ప్రవచనం,56 రకాల బోగాలు,మహా హారతి,కీర్తన,మహా ప్రసాదం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి రథయాత్రలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామ్ నాథ్ అచ్యుతదాస్ (వాసం రమేష్),నరహరి ప్రభు నాగేంద్ర బలదేవ్ దాస్, ప్రేమానంద గోవింద దాస్, సూరనాథ్ శ్రీనివాస్ దాస్,రామ్ సేవక్ లక్ష్మణ్ దాస్,అశోక్ అభయ్ దాస్, పలువురు నాయకులు,పట్టణం,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మలేసియా సదస్సుకు జగిత్యాల జిల్లావాసి

- గల్ఫ్ కార్మికుల స్థితిగతులపై అంతర్జాతీయ సదస్సు

**సూర్య జగిత్యాల**



మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో జరుగుతున్న వలస కార్మికుల అంతర్జాతీయ సదస్సుకు జగిత్యాల జిల్లావాసి, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయిండ్ల రాజిరెడ్డి హాజరవుతు న్నారు. ఈ నెల 4,5,6 తేదీలలో బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యుఐ) అనే అంత ర్జాతీయ కార్మిక సమాఖ్య, గ్లోబల్ ఆర్గనైజింగ్ అకా డమీ (జిఓఏ) సంయుక్తంగా మూడు రోజుల వలస కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నది. కార్మికుల వలసలు పెద్ద ఎత్తున జరుగుతున్న ఆసియా, గల్ఫ్ దేశాల పరిస్థితులపై చర్చ జరుగుతుందని రాజిరెడ్డి తెలిపారు. నేపాల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా,గల్ఫ్ దేశాల ప్రతినిధులు కార్మికులను పంపే దేశాలు, ఉద్యోగాలు ఇచ్చే దేశాల మధ్య సమన్వయం గురించి ప్రత్యక్ష చర్చలు జరుపుతారని ఆయన తెలిపారు.

## బిజెపి మండల కార్యవర్గం ఎంపిక...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట బిజెపి మండల కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా దుంపటి ఎల్లెందర్, శీతల మోహన్,బిద్ది నర్సింలు,ఇద్రి గణేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శిలుగా తొట్ల మల్లేష్ యాదవ్, నామాపురం విగ్నేష్ గౌడ్, కార్యదర్శిలుగా కావేటి దుర్గేష్ యాదవ్, ఎస్ దేవరాజ్ తోక స్వామి బూరవేణి మహేష్ యాదవ్, V కోశాధికారిగా గుర్రం నాగరాజుగౌడ్‌లు 23మంది కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసినట్లు కోడె రమేష్ తెలిపారు.

# కందిసాగు రైతులకు సర్కార్ ప్రోత్సాహం

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**సూర్య గన్నేరువరం**

కంది సాగు చేస్తున్న రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద రైతులకు ఉచిత కంది విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కంది సాగు ప్రోత్సహించేందుకు రైతులకు ప్రభుత్వం ఉచితంగా కంది విత్తనాలు సరఫరా చేస్తున్నదని చెప్పారు. హైదరాబాద్‌లో కొత్తగా ఆవిష్కరించిన కంది వంగడం దేశ పప్పుదినుసుల రంగంలో మార్పులకు శ్రీకారం చుడుతుందన్నారు. కొత్తరకం కంది సాగుతో పంట దిగుబడులు పెరుగుతాయని, తద్వారా రైతులకు అధిక రాబడి వస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మేలు రకం, నాణ్యమైన విత్తనాలతో సాగు చేయడం వల్ల ఆ పంటలకు ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడాల్సిన అవసరం ఉండదన్నారు. మోతాదుకు మించిన ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించాలని, సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. రైతులు తమ పోలాలలో పంట మార్పిడితో, లాభదాయకమైన వివిధ రకాల పంటలను వేసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కొత్తగా ఆవిష్కరించిన కంది సాగుతో రైతులకు అధిక లాభాలుంటాయని చెప్పారు. దిగుపడి పెరగడం వల్ల ఆదాయం అధికం వస్తుందన్నారు. కొత్తరకం కంది సాగుతో దిగుబడి పెరిగి రైతులు అదిక లాభాలు ఆర్జించవచ్చున్నారు. మార్కెట్‌లో కందికి డిమాండ్ పెరుగుతోందని, అందుకు అనుగుణంగా కంది సాగు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ, ఒడిశా, కర్ణాటకలలో కొత్తరకం కంది వంగడంతో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా అద్భుత ఫలితాలు వచ్చాయని చెప్పారు. దీనికి పెట్టుబడితోపాటు ఎరువులు, నీటి వినియోగం తక్కువని, దిగుబడి ఎక్కువని చెప్పారు. ఏడాదికి మూడు పంటలు వేయవచ్చుని. రైతులు అధిక లాభాలు తెచ్చిపెట్టే కందిసాగుపై మక్కువ చూపాలని భాగ్యలక్ష్మి కోరారు. యన చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా అదనపు సంచాలకుడు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి కిర్మణయి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మాతంగి అనిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గత పాలకులు ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడ్డారు

**- స్మార్ట్ సిటీ పనులపై విచారణ జరిపించాలని కలెక్టరుకు ఫిర్యాదు**

**- సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**సూర్య కరీంనగర్**

గత పాలకులు నగరంలో అభివృద్ధి పనుల పేర ప్రజాధనం దుర్వినియోగం చేశారని అంచనాలు విచ్చల విడిగా పెంచి అశాస్త్రీయంగా నాణ్యతా లోపంతో పనులు చేయడం వల్ల రెండు సంవత్సరాలు గడువక ముందే ఎక్కడికక్కడ ఊడి పోతున్నాయని వీటి మీద విచారణ జరిపించాలని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ స్మార్ట్ సిటీ పనులు, కూడళ్ల సుందరీకరణ పనులలో నాణ్యత లోపిస్తుందని ధర్నాలు కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేస్తే బిజెపి మాత్రం ఒక్క రోజు కూడా నోరు మెదపలేదని అందుకే ఆరోజే మేము వీరిద్దరి మధ్య చీకటి ఒప్పందం ఉందని గుర్తించామని అదే నిజమైందని నరేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నగర అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా రాలేదని బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నగరంలోని స్మార్ట్ సిటీ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటా 159.24 కోట్లు విడుదల చేసిందని సిఎం అస్యూరెన్స్ పనులకు సంబంధించి ముప్పై రెండు కోట్లకు గ్రాంట్ ఇచ్చిందని పట్టణ ప్రగతికి సంబంధించిన రెండున్నర కోట్లు చెల్లించిందని బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తుందని రాబోయే రోజుల్లో బల్దియాపై కాంగ్రెస్ జండా ఎగురవేయడం ఖాయం అని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, చర్ల పద్మ, కట్ల సతీష్, దన్నా సింగ్, ఖంరోద్దీన్,షబానా మహ్మద్, జ్యోతి రెడ్డి,ముల్కల కవిత, తిరుమల, హసీనా, కుర్ర పోచయ్య, సుదర్శన్, నెల్లి నరేష్, వంగల విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ మానేరు

**సూర్య కరీంనగర్**

ఈరోజు లయన్ ఇంటర్నేషనల్ 320G ఏర్పడి పదవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జులై 1 నుండి జులై 7 వరకు వారోత్సవాలలో భాగంగా ఇరుకుల్ల ప్రాథమిక పాఠశాలలో 35 మంది విద్యార్థిని విద్యార్థులకు 5000 విలువగల నోట్ బుక్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ మానేరు తరపున అందించడం జరిగిందని క్లబ్ అధ్యక్షులుముత్యం శంకర్ గౌడ్ తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు అందించిన దాత సుద్దాల రాజు గౌడ్‌ను అభినందించారు.దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు రానున్న కాలంలో పుస్తకాలు, బట్టలు ఇతరత్రా నిత్యవసరాలు అందించి పేద విద్యార్థులకు చేదోడు వాదోడుగా ఉండాలని ఆర్థికంగా ఉన్నవారు సామాజిక కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మానేరు క్లబ్ ప్రెసిడెంట్ ముత్యం శంకర్ గౌడ్, క్లబ్ సెక్రటరీ జిల్లా కృష్ణ, ఫాస్ట్ ZC వేముల విష్ణుమూర్తి, పడమటింటి రమేష్, సింహనాతుని వెంకటేశ్వర్లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఇన్చార్జ్ తాహసిల్దారుగా నల్ల వెంకట్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల నూతన ఇన్చార్జ్ తహసిల్దాంగా నల్ల వెంకట్ రెడ్డి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఇక్కడ పనిచేసిన రాణి బదిలీపై హనుమకొండకు వెల్లగా, జమ్మికుంట మండల తహసిల్దార్‌గా పనిచేస్తున్న నల్ల వెంకటరెడ్డికి ఇన్చార్జిగా బాధ్యతలను అప్పగించారు. మండల ప్రజలు రెవెన్యూకు సంబంధించిన సమస్యలను కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

## హుజురాబాద్‌లో కమర్షియల్ ట్యాక్స్ అధికారుల తనిఖీలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని పలు షాపుల్లో కమర్షియల్ ట్యాక్స్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలోని ఇందిరా మార్గ్ గల రాందేవ్ హెూల్ సేల్ షాప్ లో వారు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాప్ లో ఉన్న స్టాకు రిజిస్టర్ లో ఉన్న స్టాకు తేడా ఉందో లేదో పరిశీలించారు. షాపుపై వచ్చిన ఫిర్యాదు మేరకు వారు తనిఖీలు నిర్వహించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నారని తెలిపారు. ఈ తనిఖీల్లో సిటివో కవిత, ఏసిటివోలు శంకర్, ఎమ్ఏ భారీ, జూనియర్ సహాయకులు సునీత, కృష్ణవేణి, కార్యాలయ సిబ్బంది లౌద్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవానీ అమ్మవారికి కాకర కాయల మాలల అలంకరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గా భవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని కాకర కాయల మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఓడి బియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై అవగాహన ఉండాలి

**- ఆర్డీవో రమేష్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



ఓటర్ నమోదుపై బిఎల్వోలు, సూపర్ వైజర్లకు అవగాహన కలిగి ఉండాలని, నిబంధనల ప్రకారమే వాటిని నిర్వహించాలని హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరి బాలుర పాఠశాలలో బిఎల్వోలో, సూపర్ వైజర్లకు ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు వారికి అందజేశారు. ఎన్నికల సంఘం రూపొందించిన నియమాల ప్రకారం వాటిని పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ కే.కనకయ్య, మున్సిపల్ కమిషనర్ కే.సమ్మయ్య, ఆరైలు శేఖర్, రంజిత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బద్దిపల్లిలో ఉచిత వైద్య శిభిరం

**సూర్య కరీంనగర్**




కొత్తపల్లి మండలం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, ఆధ్వర్యంలో గురువారం కొత్తపల్లి మండలం బద్ధిపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు.ఈ శిభిరంలో 150 మందికి ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసిజి పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేశారు.ఈ సందర్బంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ బద్ధిపల్లి గ్రామ ప్రజలకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిం చాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ సేవలు అందు బాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ ఉచిత వైద్య శిభిరంలో, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రాచమల్ల కరుణాకర్, ప్రధాన కార్యదర్శి పోర్తి మల్లారెడ్డి,రాచమల్ల సంజీవ్, రాచమల్ల సుగుణాకర్, రాచమల్ల మహేందర్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, శ్రీకాంత్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సిఐ, ఎమ్మార్వోలను మర్యాదపూర్వకంగా కలిసిన రాకేష్

**సూర్య, వీణవంక**



జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనా రాయణ, మండల తహశీల్దార్ అంబటి రజితలను గురువారం హుజరాబాద్ నియోజకవర్గం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎడ్ల రాజేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌కు సన్మానం

**సూర్య కరీంనగర్**

జ్యోతిబాపూలే సర్కస్ గ్రౌండ్లో గురువారం లెజెండ్స్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చల్ల హరి శంకర్ ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లెజెండ్స్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ రవీందర్, కార్యదర్శి జిల్లా అంజయ్య, లెజెండ్ వాకర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# మహిళలు,విద్యార్థినిలు నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**- పని చేసే ప్రదేశాలకే వెళ్లి అవగాహన కల్పిస్తున్న జిల్లా షీ టీమ్ బృందం.**

**- మహిళలను వేధిస్తున్న పోకిరీలపై గత నెలలో 2 కేసులు ,4 పెట్టి కేసులు నమోదు.**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

విద్యార్థినులు, మహిళలు వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే భరోసా ఇచ్చారు.జిల్లాలో షీ టీమ్ బృందాలు కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థినిలకు గ్రామాల్లో పని చేసే ప్రదేశాల్లో మహిళలకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జూన్ నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో నిందితులపై రెండు ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయడంతో పాటు,4 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. విద్యార్థినులు,మహిళలు అభద్రత భావనికి



గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని, ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కెనా ల్కెంగిక వేధింపులకు గురౌవుతున్నా,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్నా మౌనంగా ఉండ కుండా, ధ్కెర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసం స్థల్లోఎవరైనా వేధించినా,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేస్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.



# మహిళలకు నెల నెలా ఆదాయం లభించేలా మార్కెట్ సుస్థిరం చేసుకోవాలి..

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మహిళలకు నెల నెలా ఆదాయం లభించేలా మార్కెట్ లో స్థానం సుస్థిరం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డి.ఆర్.డి.ఏ కార్యాలయాన్ని సందర్శించారు.రిజెన్ ఆర్ట్స్ శిక్షణ పోందిన మహిళలు ఎటువంటి యంత్రాల సాయం లేకుండా చేతితో తయారు చేసిన వస్తువులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య పెద్దపల్లి ఆధ్వర్యంలో వివిధ స్వశక్తి సంఘాలకు చెందిన 30 మందికి మహిళలు రెజిన్ ఆర్ట్స్ లో శిక్షణ అందించడం జరిగిందని అన్నారు.రెజిన్ ఆర్ట్స్ శిక్షణ నేర్చుకున్న మహిళలు ఆర్టికల్స్ తయారు చేసి నెల నెలా ఆదాయం పొం దేలా మార్కెట్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని , అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, డి.పి.ఎం.లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో "ఆపద మిత్ర" వాలంటీర్లు ముందుండాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, దుర్ఘటన సమయంలో ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రెవిన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని 120 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్. సి. సి వాలంటీర్లకు 12 రోజులపాటు ఇవ్వనున్న ఆపదమిత్ర శిక్షణను గురువారం బీసీ స్టడీ సర్కిల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదం జరిగే అవకాశాలను ముందుగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం చాలా ముఖ్యమని అన్నారు. ప్రమాదాలు ఎదుర్కొనేందుకు మొదటిదఫాలో గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. రెండవ దఫాలో డిగ్రీ కళాశాల స్థాయి, ఎన్. సి. సి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.ఆపదమిత్ర శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ, సైబర్ తదితర అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను ఇవ్వనున్నామని అన్నారు.ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆపదమిత్ర శిక్షణ తీసుకున్న వారు ప్రమాదాల నివారణకు ముందుంటారని తెలిపారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల



తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రాధాన్యత కల్పిస్తాం

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

అర్హులైన జర్నలిస్టులు అదరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలలో ప్రాధాన్యత కల్పిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలను మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ద్యావర సంజీవరాజు, కార్యదర్శి మెన్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షుడు రాగం రమేష్, ఉత్తం మహేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి మేనేని శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, గుగ్గిల సత్యనారాయణ, ములకల రాజేష్, వేముల కృష్ణకుమార్, ఎండి ఆజం, కదలి మోహన్ రావు, గోపని నరేందర్ రావు, అట్లా నగేష్, కొప్పుల శ్రీధర్, మాణిక్యం గంగాధర్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# సీజనల్ వ్యాదులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి 04**

గ్రామ, పట్టణంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఐడిఓసి సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధ్యక్షతన కీటక జనిత సీజనల్ వ్యాధులపై, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం సమర్థవంతంగా, సమన్వయంతో పనిచేసి డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులను ఎదుర్కొనడంలో సఫలీకృతమయ్యామని తెలిపారు. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించడంతో పాటు గా ప్రతిరోజు డ్రై డే పాటించాలని, కేవలం జ్వరాలనే కాకుండా ఇంటి పరిసరాలలో నీటి నిలువలు ఏమైనా ఉన్నచో, వెంటనే తొలగించాలనీ ప్రజలకు అవగాహన కలిగించలని తెలిపారు. వారానికి ఒకసారి సర్వే ఫలితాలను క్రోడీకరించి, తీసుకోవలసిన చర్యల గురించి నివేదికలు తయారు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరదల వల్ల ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయే



అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి, చేపట్టాల్సి న చర్యలు, ఈ .డి. డి. సమీపంలో ఉన్న గర్భిణ ులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు చేర్చి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామ సెక్రె టరీలు మున్సిపల్ కమిషనర్ ఫాగింగ్ మిషన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని, ఏమైన రిపేర్ ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు. వాటర్ లీకేజెస్ గుర్తించడం, వాటిని సరిచేయడం, వరదల సమయంలో ఏవైనా ప్రాంతాలు ముంపు గురైనట్టేది వారిని తరలించడానికి అనుకూలమైన సురక్షిత ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని, హైరిస్కు ప్రాంతాలను గుర్తించి, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటినుండి ప్రతి సమావేశంలో అధికారులందరూ సీజనల్ వ్యాధులు, డెంగు నివారణ చర్ల గురించి మాట్లాడుచూ, ప్రజలలో అవగాహన కల్పించ ాలని తెలిపారు. హాస్టల్స్ పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత గురించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. జిల్లా వైద్య అధికారి డా. ప్రమోద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 296 ఫాగింగ్ మిషన్స్ , 336 హ్యాండ్ పంపులు ఉన్నాయని, అదే మాదిరిగా ఇప్పటివరకు 31 వేల ఆయిల్ బాల్స్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని గ్రామాలు పట్టణాలు వాటర్ ట్యాంక్స్ శు భ్రపరచడం, క్లోరినేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. నీటి నిల్వల్లో పిచికారి చేయడానికి టీమోపాస్, ఫాగింగ్ చేయడానికి మలాథియాన్, అన్ని గ్రామపంచాయతీలు అందించడం జరిగిందని తెలిపారు. అన్ని మండలాలలో వివిధ శాఖలతో సమన్వయ%శీ% తో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి , వైద్యాధికారులు, ఏ ఎం ఓ సత్యనారాయణ, డిపిఓ రవీందర్, ఆరోగ్య విద్య బోధకులు భూమేశ్వర్ , తరాల శంకర్,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని పలువురు లబ్ధిదారులకు గురువారం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి తాను అండగా ఉంటానని అన్నారు. కాగా 29 మంది లబ్ధిదారులకు 8,35,000 రూపాయల విలువగల చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను ఆయన సందర్శించి పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రి లో రెండు క్లిష్టమైన శస్త్ర చికిత్సలు

**- వైద్య బృందాన్ని అభినందించిన సూపరిండెంట్ డా. శ్రీధర్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించి నందుకు గాను వైద్య బృందాన్ని డి సి హెచ్ ఎస్ మరియు సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ అభి నందించారు.పోతుల స్రవంతి గత కొన్ని రోజు లుగా గాల్ బ్లాడర్ లో స్టోన్ (చేదులో రాళ్లు) ల వలన ఇబ్బంది పడుతుంది. దీనితో ఆమెకు కడుపునొప్పి తో పాటు ఇతర సమస్యలు తలెత్త డంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా





వైద్యులు వైద్య పరీక్షలు పూర్తిచేసి శాస్త్ర చికిత్స కోసం అడ్మిట్ చేశారు. గడ్డం కవిత బల్కి యూ ట్రస్ ఫైబ్రైడ్ సిస్టుతో బాధపడగా రెండు రోజుల క్రితం వైద్య పరీక్షలు చేశారు. ఆమెకు కడుపు నొప్పి తో పాటు రక్తస్రావం తో ఇబ్బంది పడగా వైద్యులు ఆపరేషన్ కోసం సిఫార్సు చేశారు. కవితకు గతంలో మూడు పెద్ద ఆపరేషన్లు కావటంతో గర్భసంచికి మూత్రశయంకు అతుకులుగా ఏర్పడి ఉన్నా కానీ ఆస్పత్రి వైద్య సిబ్బంది ఆపరేషన్ చేసేందుకు నిర్ణయించారు. ఇరువురికి గురువారం లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్, జనరల్ సర్జన్ సాయి ప్రసాద్, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ అనసూయ, భవాని, కృష్ణవేణి అనస్తీసియా డాక్టర్ స్వాతి ల ఆధ్వర్యం లో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలను పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సమర్ధవంతంగా నిర్వహి స్తున్నారని, ఇబ్బందులతో వచ్చిన పేషెంట్ కు అడ్మిషన్ నుంచి నాణ్యమైన వైద్యం, ఆహ్లాదకర మైన వాతావరణం, కావలిసిన మందులు, అవస రమైన అన్ని రకాల పరీక్షలు, వీటితో పాటు అదనంగా టిఫ్ఫా స్కాన్ సేవలు, 2 డి ఎకో సేవలు , నవ జాత శిశు ప్రత్యేక సేవలు పెద్ద పల్లి మాత శిశు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లా ప్రజలు ఈ సేవలు వినియోగించు కోగలరని డిసిహెచ్ఎస్, సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ కోరారు.

# రామగిరి మండల బిజెపి నూతన కమిటీ నియామకం

**- కమిటీ సభ్యులకి పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సునీల్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి రామగిరి మండల బిజెపి కమిటీ 46 మంది సభ్యులతో కలిపి నూతన రామగిరి మండల బిజెపి కమిటీ ప్రకటించడం జరిగింది. ఈ కమిటీ పత్రాలను గురువారం రోజు పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు సునీల్ రెడ్డి కమిటీ సభ్యులకి అందజేయడం జరిగింది. ఈ కమిటీ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది అని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి, సునీల్ రెడ్డి అన్నారు. రామగిరి మండల నూతన కమిటీ ఎటువంటి స్వార్థం లేకుండా



ప్రతి గ్రామంలో, ప్రతి బూత్ లలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం నూతన కమిటీ పని చేస్తుందని తెలియజేశారు.రామగిరి మండల బిజెపి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులం దరికి బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి, సునీల్ రెడ్డి,రామగిరి మండల బిజెపి అధ్యక్షులు కొండు లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలియజేశారు.తోట్ల రాజు (బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి), మద్దూరి సాగర్ (బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి), చీదురాల శివ ప్రసాద్(రామగిరి పట్టణ అధ్యక్షులు & కోశాధి కారి), నాంసాని మహేష్ (మండల ఉపాధ్య క్షులు),పిడుగు రాజు (మండల ఉపాధ్యక్షులు), ఇరుగురాల సంపత్ (మండల ఉపాధ్యక్షులు), బత్తిని శివకుమార్ (మండల కార్యదర్శి), కొత్త కమలాకర్ (మండల కార్యదర్శి ),అంకాల కుమార స్వామి(మండల కార్యదర్శి) లను నియమించారు.

## క్రిసెంట్ పాఠశాలలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



అంతర్జాతీయ ప్లాస్టిక్ నిషేధిత దినోత్సవం ను పురస్కరించుకొని శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రీసెంట్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల నుండి శ్రీరాంపూర్ అంబేద్కర్ చౌర స్తా వరకు ర్యాలీగా వచ్చి ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించిన నినాదాలు చేస్తూ ప్లకార్డ్స్ లను ప్రదర్శించారు. బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సయ్యద్ వజహతుల్లా అయజ్,సీఈవో తహబిల్లాల్, ఎండి జమీరుద్దీన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించాలని దానిని వాడకూడదన్నారు. ఇంచార్జ్ జాఫర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్రమాదక రమని దానిని ప్రజలు ఎటువంటి అవసరాలకు వాడకూడదని దీని వాడకం ప్రభుత్వం నిషేధించిందని అయినా ప్రజలు దీనిని వాడుతున్నారన్నారు. ఇది నీటిలో కానీ, మట్టిలో కానీ, కాల్చిన కానీ కాలుష్యం చేస్తుందని కాబట్టి దీనిని శాశ్వతంగా నిషేధించడం పరిష్కారమన్నారు. వీటికి బదులుగా గన్ని బ్యాగ్స్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఇంచార్జ్ ఫర్జానా, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి

**సూర్య మంథని రూరల్**

మంథని మండలంలోని చిన్నఓదాలలో విద్యుత్ ఘాతంతో గేద మృతి చెందిం ది. చిన్న ఓదాల గ్రామానికి చెందిన చిట్టవేణి పద్మకు చెందిన గేదె (సుమా రు రూ.30 వేలు విలువగలది) గోపా ల్పూర్ శివారులో మేత కోసం వెళ్లి విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చే లా చూడాలని బాధితురాలు పద్మ ఈ సందర్భంగా కోరారు.

## మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుగా చారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుగా సెంటినరి కాలనీకి చెందిన సింగరే ణి ఉద్యోగి పరంకుశం శ్రీని వాస చారిని గురువారం నియమించారు. ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నిర్ణయం మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతుల జ్యోతి రెడ్డి ఈయనకు నియామక పత్రాన్ని అందిం చారు. ఇందులో భాగం గా సెంటినరీకాలనిలో జేఏసీ ఆధ్వర్యంలో సన్మా నం చేయడం జరిగింది. అనంతరం మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మొల్మూరి శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ మాట్లాడుతూ శ్రీనివాస చారి సింగరేణి ఉద్యోగం చేస్తునే తెలంగా ణ ఉద్యమంలో చురు కుగా పాల్గొనడం జరిగింద న్నారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ, హక్కుల సాధనకు కోసం చేసిన ఈ నియమానికి న్యాయం చేయాలని కోరా రు. ఉద్యమకారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి న్యాయ ం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోముల లక్ష్మీనారాయణ, మేకల మారుతి, తీగల శ్రీధర్, రాజేష్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని బోయినిపేట ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం బోయినిపేట లక్ష్మీ దేవి ఆలయం ఆవర ణలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావే శంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం కుల పెద్దలుగా అట్టెం రాజు, సుంకరి జగదీశ్వర్, పోతరవేణి నడిపి రాజు లను ఎన్నుకున్నారు.అకౌంటెంట్ గా రాచకొండ రాజేందర్, రికార్డు అసిస్టెంట్ గా జడిగల రాము లను నియమించారు. నూతనంగా ఎన్నికైన వారిని సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందించారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులు హామీ ఇచ్చారు.

## రామగిరి ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దారి మైసమ్మకు పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పన్నూరు చౌరస్తాలోని మైసమ్మ ఆలయం వద్ద ట్రాక్టర్ యజమానులు మైసమ్మ తల్లికి గురు వారం మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా మైసమ్మ తల్లి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుంద న్నారు. వాతావరణ మార్పు వలన రైతులు ప్రజలు ఆయురా రోగ్యాలతో ఉండాలని గ్రామ దేవతలకు ఆషాడ మాసంలో మొక్కులు చెల్లిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోఅసోసియేషన్ నాయకులు మొలుమూరి సత్యం, వేగోళపు సత్యనారాయణ, నాడెం లింగయ్య, వేగోళపు కృష్ణస్వామి, రంగు నరసయ్య, నామిని మల్లయ్య, తొట్ల మల్లయ్య, గిరవీణ రాములు, కనవేన సదానందం, అల్లి సతీష్, అల్లి సురేష్, గిరవెన రాకేష్, తీగల శ్రీధర్, కొండవేణ ప్రభా కర్, పందిళ్ళ మొగిలి, బబ్లు పాల్గొన్నారు.

## ఇబ్బందులకు గురి చేస్తున్న ఆర్&బి అప్రోచ్ రోడ్లతో ప్రమాదాలు

**-పట్టించుకోని అధికారులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని ఆర్&బి ప్రధాన రహదారి పక్కనుండి గ్రామా లకు వెళ్తున్న అప్రోచ్ రోడ్లు ప్రయాణికులను, వాహనదారు లను ఇబ్బందు లకు గురి చేస్తున్నాయి. సెంటినరీ కాలనీ నుండి పన్నూర్ X రోడ్డు వరకు ఆర్&బి శాఖ ఆధ్వర్యంలో తారు (బీటీ) రోడ్డు నిర్మాణం పూర్తయింది. కాగా ఈ తారు రోడ్డు పక్కన నుండి పలు గ్రామాలకు వెళ్లే అప్రోచ్ రోడ్లకు తారు వేయకపోవడంతో కంకర తేలింది. ప్రతినిత్యం వాహనదారులుఆర్&బి రోడ్డు దిగే క్రమంలో ఈ కంకర మీది నుండి జారిపడుతున్నారు. ఆర్&బి అధికారులు మాత్రం తమకెందుకులే అని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలబడుతున్నాయి. ముఖ్యంగా సెంటినరీ కాలనీ లోని కల్వచర్ల దాటగానే స్పీడ్ బ్రేకర్ ప్రాంత ముకు ఇరువైపుల కాలనీలోకి వెళ్లే రహదారికి, తెలంగాణ చౌరస్తాలో ఇరు వైపుల కాలనీకి వెళ్లే రహదారిలో, మార్కెట్ చౌరస్తాలో ఇరువైపులకు వెళ్లే రహదారిలో, సింగరేణి నర్సరీ ప్రాంతంలో ఇరువైపులకు వెళ్లే రహదారిలో కంకర తేలి ప్రయాణికులు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. ఇప్పటికే చాలామంది ద్విచక్ర వాహనదారులు పడిపోయి తీవ్ర గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా ఆర్&బి అధికారులు స్పందించి దీనిపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## జై బాపు జై భీమా జై సంవిధాన్ సభ విజయవంతం చేయాలి

**-టౌన్ అధ్యక్షుడు గుండేటి రాజేష్**



**సూర్య యైటింక్లైన్ కాలనీ**

జూలై 4వ తేదీన హైదరాబాద్‌లో జై బాపు జై భీమా జై సంవిధాన్ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ కోరారు.రామగుండం శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు సభను విజయవంతం చేయడానికి రామ గుండంలో టౌన్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో 5 డివిజన్ల అధ్య క్షులతో ప్రత్యేక సమావేశం జరిగింది.సభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షు లు మరెల్లి రాజిరెడ్డి పాల్గొన్నవారు మార్కా రాజు, తిరుపతి రెడ్డి, M.సాగర్, అనుము రాములు, సారయ్య నాయక్, యాదగిరి తిరుపతి, పరకల ప్రశాంత్, మెరుగు రాజేష్, మేకల అజయ్, ఓదెల కుమార్, సంపత్, G.రమేష్, T.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్

- పోలీసుల పనితీరును మెరుగుపరచడం కోసమే పోలీస్ డ్యూటీ మీట్
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు మంచి గుర్తింపు, గౌరవం
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ గురువారంతో ముగిసింది. రెండవ రోజు పలు అంశాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ పోటీలను నిర్వహించారు. ఆర్మ్ రిజర్వ్ విభాగాలైన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ పనితీరును పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా పరిశీలించారు. మొదటగా ఆయన పోలీసు జాగిలాల నుండి గౌరవ వందనం స్వీకరించి తదుపరి జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను వివిధంగా గుర్తిస్తాయో, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. బాంబు డిస్పోజల్ ముఖ్య మైన ప్రదేశాలను ఏ విధంగా సర్చ్ చేయడం జరుగుతుంది, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ ద్వారా భూమి లోపల పాతిపెట్టిన మందుగుండు సామాగ్రిని, అనుమానస్పదమైన, ప్రమాదకరమైన ఇనుప





వస్తువులను ఏ విధంగా నిర్వీర్యం చేయడం జరుగుతుంది అనే విషయాలను బీడీ టీమ్ సిబ్బంది ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బందిలో సామర్థ్యం, ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటీ మీట్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకమని, వృత్తి నైపుణ్యాన్ని మరింతగా మెరుగుపరుచుకోవాలని సూచించారు. పోలీసులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించడం ద్వారా వారి పనితీరును మెరుగుపరచడానికి, నైపుణ్యాలను పెంపొందించడానికి దోహదం చేస్తాయని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం జోన్ స్థాయి డ్యూటీ మీట్ లో 91 మంది అధికారులు, సిబ్బంది కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పాల్గొన్న వారిలో ప్రతిభ, సామర్థ్యం ఆధారంగా తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున, రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సీపీ కోరారు. రాష్ట్ర, జాతీయ స్థాయి డ్యూటీ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ట్రాఫిక్ ఏసిపి చెల్పూరి శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, ఆర్ఐ లు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సానుకూల దృక్పథంతో ఆలోచించాలి...

- డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల,జిల్లా వైద్య ఆరోగ్య వైద్య శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు మానసిక ఆరోగ్యంపై గ్రూప్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నంచందర్ ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ బి.ప్రవీణ్ కుమార్ హాజరైనారు. కార్మికులకు కౌన్సిలింగ్, చికిత్స పద్ధతులను తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమస్యలు ఎదురైనప్పుడు సానుకూల దృక్పథంతో ఆలోచించాలని,ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని,సమస్యపై కాకుండా వాటి పరిష్కార మార్గాలపై దృష్టి నిలపాలని అన్నారు. మద్యపాన వినసనంపై మాటాడుతూ దీనిపై కార్మికుల్లో అనేక అపోహలు ఉన్నాయని అన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో తనను సంప్రదిస్తే వైద్యం అందించి మద్యపాన వ్యసనం నుండి విముక్తి కల్పిస్తామని తెలిపారు. తంబాకు, బీడీ, సిగరెట్ ను ఉపయోగించ డం వలన అనేక శారీరక,మానసిక రుగ్మతలు వస్తాయని అన్నారు.చెడు అలవాట్ల వల్ల గుండె, ఛాతీలో మంట, అల్సర్స్, కాలేయం,మెదడు, నరాలు దెబ్బతిని మానసిక,శారీరక అనారోగ్యం ఏర్పడుతుందని అన్నారు.సైకాలజిస్ట్ కె.పున్నంచందర్ మాట్లాడుతూ కార్మికుల్లో ఎక్కువగా నిద్ర సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు మందులు, కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాపెల్లి లత, కొండ ఉమ, బుర్ర శ్రీమతి కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన ఆటో యూనియన్ సభ్యులు...

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై వేముల లక్ష్మణ్ ను శాలువాతో సన్మానించారు. ఆటో యూనియన్ సభ్యులు



గొడుగు సంజీవ్, ఒగ్గు అనిల్, భూత, శ్రీనివాస్, లింబాద్రి, పాల్గొన్నారు.

## శివసేనలోకి ఎమ్మెల్యే రాజాసింగ్ వస్తానంటే సాదరంగా ఆహ్వానిస్తాం

- శివసేన సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి,రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ డాక్టర్ గణేష్ గౌటే

**సూర్య, గంభీరావుపేట**



శివసేనలోకి గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ వస్తానంటే సాదరంగా ఆహ్వానిస్తామని శివసేన సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ డాక్టర్ గౌటే గణేష్ అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం గణేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో హిందుత్వ పార్టీ ఏదైనా ఉందంటే అది శివసేన యుబీటీ పార్టీగా రాజసింగ్ గుర్తించారు కాబట్టి తను శివసేనలోకి వస్తానను కోవడంలో తప్పు లేదన్నారు. బీజేపీ లో హిందుత్వం వాదులకు స్థానం లేదని మరోసారి రుజువైందన్నారు. రాజసింగ్ లాంటి నాయకుడే బీజేపీ లో ఉన్న సమస్యల్ని స్వయంగా చెప్పడమే దానికి నిదర్శనమని ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బిఆర్ఎస్ పార్టీ, ఏంఐఎం పార్టీలతో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకున్నారనీ అన్నారు. అందుకే రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో ఒక మాట కేంద్రంలో ఒక మాట మాట్లాడుతున్నారనీ,బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన వాళ్లుఇప్పుడు రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దీపక్ రెడ్డి, ఇలా రెడ్లల పార్టీగా భారతీయ జనతా పార్టీ అని చెప్పుకోవాల్సిన అవసరం వస్తుందని రాజసింగ్ లాంటి ఒక హిందుత్వాది బహిరంగంగానే చెప్పడం జరిగిందని గౌటే గణేష్ అన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనర్‌ను కలిసిన జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్

**సూర్య, మంథని**

పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను, ఏసీపి మడత రమేష్‌లను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు.ఈ సందర్భంగా వారితో పలు సమస్యలపై చర్చించి రోడ్డు భద్రతపై, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై, ప్రజల్లో అవేర్నెస్ కార్యక్రమలపై ఇతర పలు సమస్యలపై మాట్లాడడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించినందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు, ఏసిపి మడత రమేష్‌కు మంథని సురేష్ ధన్యవాదాలు తెలియజేశారు.



## కేటీఆర్, హరీష్‌లపై అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

- కంచర్ల రవి గౌడ్

**సూర్య, సిరిసిల్ల టౌన్**




కేటీఆర్,హరీష్ రావులపై అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని మంత్రి పయ్యావుల కేశవ్ క్షమాపణ చెప్పాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్, హరీష్ రావులపై మాట్లాడే అర్హత మీకు లేదని మీ పార్టీ తెలంగాణ ద్రోహుల పార్టీ అని ఇక్కడి ప్రజలకు తెలుసని,తెలంగాణ వ్యతిరేకం కాదని మాట్లాడడం విడ్డూరమని అన్నారు.మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావులపై మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దం అనిల్ గౌడ్,వడ్లూరి సాయి,కిరణ్,కోడం వెంకటేశం,ఎండి అజ్జు,గాజుల మహేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదు శాతం పెంచుకోవాలి

- సిడిపిఓ ఉమారాణి

**సూర్య, ఇల్లంతకుంట**

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదు శాతాన్ని పెంచుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిడిపిఓ ఉమారాణి అన్నారు. గురువారం



మండలంలోని కంది కట్కూరు, పొండలావురం, నారెడ్డి పల్లే, వంతడుపుల గ్రామాల్లోని కేంద్రాలను సందర్శించి అనంతరం పెద్ద లింగాపూర్ సెక్టార్ లోగల రామోజీపేటలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లల నమోదు చేస్తూ,0-5 సంవత్సరాల పిల్లల బరువులు తీస్తూ, తక్కువగా వున్న వారికి ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందజేస్తున్న పోషకాల కలిగి వున్న వాటిని అందించాలన్నారు. ఎన్ హెచ్ టి ఎస్ యాప్‌లో నమోదు ఏస్ ఏ ఎం, ఎం ఏ ఎం పిల్లలను గుర్తించి బాలామృతం ప్లెస్ అందించాలని సూచించారు.ఈ సమావేశంలో సెక్టార్ సూపర్ వైజర్ సూర్యకళ, అంగన్వాడీ టీచర్లు మంగ, రమాదేవి,రాజేశ్వరి,సునీతా దేవి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, వీర్నపల్లి**

భారత ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష, జన భగీరథ అభియాన్ కింద నిర్వహిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత తెలిపారు. గర్జనపల్లిలో గిరిజనుల వికాసానికి, సామాజిక ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గూర్చి గురువారం అవగాహన కల్పించారు. ఆధార్ కార్డు, వృద్ధాప్య పెన్షన్,రేషన్ కార్డ్ వంటి వాటికి దరఖాస్తులు స్వీకరించామన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ జడ్పీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల పరామర్శలు

**సూర్య,ఇల్లంతకుంట**

మండలంలోని పలు గ్రామాలకు చెంది గాయపడిన, మృతి చెందిన కుటుంబాలను రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిద్ధం వేణు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డి లు, పార్టీ శ్రేణులు కలిసి పరామర్శించారు. మండలంలోని తిప్పపూర్ గ్రామానికి చెందిన బోయిని రమేష్ బైక్ అక్సిడెంట్ లో కాలు ఫ్రాక్చర్ కాగా, దాచారం గ్రామానికి చెందిన కమలాకర్ రావు ప్రమాదవశాత్తు కాలికి గాయంకాగా,ముస్కానిపేట గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సంజీవరెడ్డి ప్రమాదంలో మరణించగా వారి కుటుంబసభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.దాచారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త బర్ల రమేష్ వాళ్ళ చిన్నమ్మ బర్ల లక్ష్మినర్సవ్వ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ఆర్థిక సహాయం అందజేశారు.మాజీ ఎంపీటీసీ బర్ల తిరుపతి, సీనియర్ నాయకులు వాడే సంజీవరెడ్డి, రాగటి రమేష్, సావనపల్లి అనిల్ కుమార్,మాజీ ఏఎంసి డైరెక్టర్ అవారి బాబు,దాచారం గ్రామశాఖ అధ్యక్షులు కుడుముల నాగరాజు,దుబ్బ బాలయ్య, దమ్మని రాజు, బెజ్జంకి రమేష్, దమ్మని దుర్గయ్య, బర్ల రమేష్, ప్రమోద్, ముత్యం, మల్లయ్య, గజ్జెల రాం చంద్రం, బాల లింగం, భాను,హరీష్,లింగంపల్లి బాబు పాల్గొన్నారు.



# రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు

-త్వరలో స్కానింగ్ పరికరం, ఫోటో థెరపి, వార్మర్ల ఏర్పాటు - సామాజిక ఆసుపత్రి, ఎం.సి.హెచ్ లో బయో మెట్రిక్ అటెండెన్స్, సిసి కేమేరాల ఏర్పాటు

- మంథని సామాజిక ఆసుపత్రిని తనిఖీ చేసిన డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ శ్రీధర్

**సూర్య మంథని**



రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, క్లిష్టమైన కేసులు మినహా ఎటువంటి కేసులను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. గురువారం డి.సి.హెచ్.ఎ.స్ డాక్టర్ శ్రీధర్ మంథని సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతవారం మంత్రి శ్రీధర్ బాబు రివ్యూ మీటింగ్ లో మంథని సామాజిక ఆసుపత్రి నుండి రిఫరల్స్ ఎక్కువగా చేస్తున్నారని, వైద్యులు సకాలంలో స్పందించడం లేదని, ఇటువంటి లోపాలను సరి చేయాలనీ మంత్రి ఆదేశించారని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు మంథని లోని సామాజిక ఆసుపత్రి, ఎంసిహెచ్ రెండు ఆసుపత్రులలో బయోమెట్రిక్ పరికరాలు, సి సి కెమెరా లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పార్టీషన్ ద్వారా ఓ పి గదులను పెంచి పేషెంట్ యొక్క గోప్యతను కాపాడేవిదంగా చర్యలు చేపడుతామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రి పైన నమ్మకం పెంచుకొనే విదంగా ఒక స్కానింగ్ పరికరం, నవ జాత శిశువు లకు ట్రీట్మెంట్ చేయడానికి ఒక ఫోటో థెరఫీ, వార్మర్ లను జిల్లా కలెక్టర్, పెద్దపల్లి సహకారం తో అతి త్వరలో ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. పేషెంట్ రిఫరల్ పైన దృష్టి సారించి అత్యవసరం అయినా, క్లిష్ట పరిస్థితి లో వున్నా పేషెంట్ లు తప్ప మిగతా పేషెంట్ లకి మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందేవిదంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పర్యటనలో డి.సి.హెచ్.ఎస్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సామంత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన

- జిల్లా పర్యవేక్షకులు డా. శ్రీధర్

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం నంది మేడారంలో నూతనంగా నిర్మించిన హాస్పిటల్ ని గురువారం నాడు జిల్లా పర్యవేక్షకులు డాక్టర్ కే శ్రీధర్ సందర్శించారు. ఈ హాస్పిటల్ జనవరి 2023 నాడు 5 కోట్ల 70 లక్షల వ్యయముతో శంకుస్థాపన చేయడం జరిగింది. ఇప్పుడు ఈ నిర్మాణం 95 శాతం వరకు పూర్తి అయింది. ఇట్టి హాస్పిటల్ త్వరలో ప్రారంభించడం జరుగుతుందని ...ఇట్టి హాస్పిటల్ కు కావాల్సిన వైద్యులు, ఇతర సిబ్బందిలో కొంత మందిని రెగ్యులర్ ప్రాతిపదికన తీసు కోవడం జరిగింది. హాస్పిటల్ నడపడానికి అవసరమైన మిగతా సిబ్బందిని గుర్తుంచి కమీషనర్, జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపడం జరుగుతు ంది. ఈ ఆసుపత్రికి కావలిసిన వైద్య పరికరాలు మరియు ఇత్రరత్ర సామా గ్రిని సమాకుర్చుకోవటానికి కమీషనర్ కి ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఈ ఆసుపత్రిలో త్వరలో ప్రసూతి, పిల్లల, మత్తు వైద్య నిపుణులను, జనరల్ డాక్టర్లను నింపే ప్రయత్నం జరుగుతుందని డా. శ్రీధర్ ఒక తెలిపారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం. ఐ.పి.యస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతా పరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబం ధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

## స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులపై ప్రాజెక్టుల వారిగా పూర్తి వివరాలు అందించండి

- అధికారులకు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో పనులు పూర్తైనవి... .కొనసాగుతున్న అభివృద్ధి పనుల పై ప్రాజెక్టుల వారిగా పూర్తి వివరాలను అధికారులు అందించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం రోజు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో చేపట్టిన 34 ప్రాజెక్టుల పనుల వారిగా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పనులు పూర్తి చేసిన ప్రాజెక్టుల వివరాలతో పాటు ప్రస్తుతం అభివృద్ధి స్తాయిలో ఉన్న ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు సూచనలు చేసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో ప్రస్తుతం కొనసాగుతున్న డిజిటల్ లైబ్రరీ భవనం, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంటోల్ భవనం, బాలసధనం భవనంతో పాటు పలు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలని కోరారు. పూర్తైన ప్రాజెక్టుల పనుల్లో ఏమైన సమస్యలు ఉంటే వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఈఈలు యాదగిరి, సంజీవ్ కుమార్, డీఈలు లచ్చిరెడ్డి ఓం ప్రకాష్, అయూబ్ ఖాన్, ఏఈలు సతీష్, గట్టు స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి రైస్ బ్యాగ్ మరియు నిత్యవసర సరుకులు అందజేత


**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన పిట్ల ధర్మేం దర్ గత కొన్ని సంవత్సరాలుగా అనారో గ్యంతో పక్షవాతం వచ్చి కాళ్లు చేతులు పడిపోయిన స్థితిలో మాటలు కూడా రాకుండా ఉన్న అతను చాలా బీద స్థితిలో ఉన్నా డని తెలుసుకొని పొలాస శంకర్ వాళ్ల కొడుకు అయినా ఈశ్వర్ పుట్టిన రోజు సందర్భంగా పిట్ల ధర్మేందర్ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయాలని నిర్ణయించుకున్నారు. గ్రామ యువకుల సహకా రంతో ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకులు వారి కుటు ంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈసరి శ్రీనివాస్ లోకోజీ సతీష్, కొడగంటి గంగాధర్, మాదం బాబు, పాటి సుధాకర్, గొర్రె నందు, మెరుగు నరేష్, పానుగంటి శ్రీనివాస్, పిట్ల సువర్ణ, పిట్ల రాజయ్య, మరి యు వడకట్టు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరుకులు పంపిణీ చేసిన పొలాస శంకర్ కుటుంబ సభ్యులకు పిట్ల లింగవ ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుని జన్మదిన వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు బోల్లి రామ్మోహన్ 50వ జన్మదిన వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలో రామ్మోహన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి పూలమాలలు శాలువాలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు కేకులు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్ పుట్టినరోజు వేడుకలను మండల ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. రామ్మోహన్ను గజమాలతో స్వాగతం పలికి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు.

## రైతులు ఖాతా దారులు అప్రమత్తంగా ఉండాలి

- కేడిసిసి మేనేజర్ మనోజ్ కుమార్

**సూర్య చొప్పదండి**



సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు బ్యాంకు ఖాతాల విషయంలో అప్రమ త్తంగా ఉండాలని కెడిసీసీ మేనేజర్ మనోజ్ కుమార్ అన్నారు. చొప్పదండి మండలం భూపాలపట్నంలో కెడిసీసీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతు జన్ ధన్ యోజన ఖాతాలు, పి.యమ్. జీవన జ్యోతి భీమా,పి.యమ్. సురక్ష భీమా యోజన,అటల్ పెన్షన్ యోజన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు పొదుపు ఏలా చేయాలో, ఫిక్స్ డిపాజిట్ మీద అత్యధిక వడ్డీ ఇస్తున్న బ్యాంకులు వివిద అంశాల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కేడిసిసి బ్యాంకు మేనేజర్ మనోజ్ కుమార్, ఏఫ్ యల్ సి అనిల్ కుమార్,పీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్,పిఏసియస్ డైరెక్టర్ నాంపల్లి మల్లయ్య, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు,లచ్చయ్య ,అంజయ్య,పూదరి సత్యం, ఆకుల భూమయ్య, రైతులు యువకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్

**సూర్య -పెద్దపల్లి రూరల్**



సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ అన్నారు. రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు మండలం లోని గౌరెడ్డి పేట లో ఎస్సై ఆధ్వర్యం లో ప్రజలకు డయల్ 100, సైబర్ నేరాలు, గంజాయి వినియోగంతో జరిగే నష్టా లు ఉపయోగంపై గురువారం అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యస నాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో మాదక ద్రవ్యాల సరఫరాపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉందని, తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్, యువకులు పాల్గొన్నారు.

### సింగరేణిలో పచ్చదనం పెంపుదలకు

# కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్)తో అవగాహన ఒప్పందం

- పచ్చదనంతో పాటు స్థానికుల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు
- ఓపెన్ కాస్ట్ ఓవర్ బర్డెన్ డంపులు, ఖాళీ ప్రదేశాలు, బొగ్గు రవాణా బెల్టుల పక్కన పెద్ద ఎత్తున మొక్కల పెంపకం
- కన్హా ఆశ్రమం ద్వారా పచ్చదనం పెంపుదల, పర్యావరణ పార్కుల ఏర్పాటు, వర్షారణ్యాలు, హరిత కంచెల ఏర్పాటు.
- పనుల్లో స్థానికులకు భాగస్వామ్యం
- కేంద్ర బొగ్గు ,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి గని ప్రాంతంలో పచ్చదనాన్ని పెద్ద ఎత్తున పెంచాలన్న కేంద్ర పర్యావరణ మరియు అటవీ శాఖల ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ గనుల ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి, పలు రకాల పర్యావరణ హిత చర్యలు చేపట్టడానికి ప్రముఖ యోగా మరియు పర్యావరణ పరిరక్షణ సంస్థ అయిన హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం) వారితో సింగరేణి సంస్థ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం హైదరాబాద్‌కు సమీపంలోని కన్హా శాంతి వనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం పై సింగరేణి సంస్థ నుండి సీఎండీ ఎన్. బలరామ్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ నుండి డైరెక్టర్ సంజయ్ సెహగల్ సంతకాలు చేశారు. ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం సింగరేణి ప్రాంతంలో కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యం




లో నర్సరీలను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున మొక్కలను నాటడం, పెంచడంతో పాటు ఎకో పార్కులను నిర్మించడం, వర్షారణ్యాలు, హరిత కంచెల ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మీద, ఖాళీ ప్రదేశాలలో, బొగ్గు రవాణా బెల్టులకు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచనున్నారు. ప్రతీ ప్రదేశంలో నాటిన మొక్కలు 90% పైబడి పాదుకొని వృక్షాలుగా పెరగడానికి కృషి చేస్తారు. ఈ కార్యక్రమాలలో సమీప గ్రామాల ప్రజలను కూడా భాగస్వాములను చేస్తూ, వారి అవసరాలకు, ఉపాధి కల్పనకు కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ పనిచేస్తుంది. సింగరేణి సంస్థ ఇప్పటికే పెద్ద ఎత్తున మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తుంది. 14,900 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 7 కోట్ల మొక్కలను నాటి వాటిని వనాలుగా పెంచుతోంది కాగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) వారితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ఆరు జిల్లాలలో అవసరమైన చోట ఈ తరహా పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి కన్హా ఆశ్రమ సహకారాన్ని తీసుకోవడానికి ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది అన్నారు. కన్హా ఆశ్రమం వారు యోగా కార్యక్రమాలు, పర్యావరణహిత చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి మంచి పేరును సాధించారని, ఈ సంస్థతో కలిసి సింగరేణిలో పర్యావరణహిత, సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర బ్రార్, సింగరేణి డైరెక్టర్ (పా) గౌతం పొట్రు, ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేరస్థులను రిమాండ్ చేయడమే కాదు...

- వారికీ శిక్ష పడే వరకు కృషి చేస్తూన్నా కరీంనగర్ రూరల్ పోలీసులు..
- ఒకే రోజు ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్ష

**సూర్య, కరీంనగర్**

నేరస్థులను రిమాండ్ చేయడమే కాదు...వారికీ శిక్ష పడే వరకు కృషి చేస్తూన్నారూ కరీంనగర్ రూరల్ పోలీసులు.. వివరాల్లోకి వెళితే తేదీ :- 03 -07-2025 రోజున J .వెంకట సత్య రాజ కిరణ్ Honble II Addl JMFC Court కరీంనగర్ రెండు వేరు వేరు కేసుల నందు, ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్ష, జరిమానా విధించడం జరిగింది. ఒక కేసులో ఒకరికి ఒక సంవత్సరం జైలు శిక్ష, 1000 /- జరిమానా విధించగా...., మరో కేసులో ఇద్దరు నిందితుల కు రెండు సంవత్సరాలు జైలు శిక్ష, .2000 /- జరిమానా విధించడం జరిగింది.కేసులు వివరములు పరిశీలించగా నిందితులు వాడ్నలా శ్రీనివాస్ నివాసం వల్లంపహాడ్, కరీంనగర్, పెంచాలా మాధవ్ తండ్రి గోపాల్ రావు నివాసం కట్టరాంపూర్, కరీంనగర్, ఫిర్యాదుదారుడు వాడ్నలా రవీందర్ తండ్రి రామయ్య నివాసం వల్లంపహాడ్ సంప్రదించి, తన కుమారుడు సాయి కిరణ్‌కు హైదరాబాద్ లోని ట్రైక్విట్రా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చి, ఫిర్యాదుదారుడి నుండి రూ. 1,20,000/- తీసుకున్నాడు, కానీ తన కొడుకుకు ఉద్యోగం ఇప్పించలేదు, వారి మొత్తాన్ని తిరిగి ఇవ్వలేదని దరకాస్తు ఇవ్వగా అప్పటి ఇన్స్పెక్టర్ బి. కృష్ణ గౌడ్ కేసు నమోదు చేసి, సాక్షుల విచారణ అనంతరం ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా కోర్ట్ నందు ప్రస్తుత ఇన్స్పెక్టర్ ఆదేశారానుసారం కోర్ట్ కానిస్టేబుల్ పరమేశ్వర్ సాక్షులను కోర్ట్ వారి ముందు హాజరు పరిచి శిక్ష పడేటట్లు చేసారు. కోర్ట్ వారు విచారణ అనంతరం ఇద్దరు నిందితులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష, 2000 /- జరిమానా విధించడం జరిగింది.మరో కేసులో నిందితుడు/డ్రైవర్ మాదాసు తిరుపతి నివాసం లింగాపూర్ గ్రామం, మానకొండూర్ మండలం ,అనునతడు తన లారీ ను ఢీకొట్టాడు. ఫలితంగా విక్రమ్ ఏ సుంకే వీరేశం, పిలియన్ రైడర్ ఏ లచవ్వ కిందపడి తీవ్ర రక్తస్రావంతో మరణించారు. అతని మోటార్ సైకిల్ కూడా పూర్తిగా దెబ్బతిందని దరకాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి, సాక్షుల విచారణ అనంతరం ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా కోర్ట్ నందు ప్రస్తుత ఏ . నిరంజన్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆదేశారానుసారం కోర్ట్ కానిస్టేబుల్ పరమేశ్వర్ సాక్షులను రంజిత్ కుమార్, Assistant Public Prosecutor, ద్వారా కోర్ట్ వారి ముందు హాజరు పరిచి శిక్ష పడేటట్లు చేసారు. కోర్ట్ వారు విచారణ అనంతరం నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష, Rs.1000 /- జరిమానా విధించడం జరిగింది.

# గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి

**సూర్య, నాగిరెడ్డిపేట్**

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం మండలంలోని తాండూర్ గ్రామంలో చోటుచేసుకుంది.స్థానిక ఇన్చార్జ్ ఎస్హెచ్ఓ మనోహర్ రావు తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ గ్రామానికి చెందిన బైండ్ల అనిల్ కుమార్ (16) అనే యువకుడు కల్లు త్రాగుడుకు బానిసై, జీవితంపై విరక్తి చెంది బుధవారం గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు అన్నారు. గడ్డి మందు సేవించిన అనిల్ కుమార్ ను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు



తెలిపారు. మృతునికి తండ్రి నర్సింలు, తమ్ముడు నాగార్జున్‌లు ఉన్నారు. మృతుని తమ్ముడు బైండ్ల నాగార్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి



దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్చార్జ్ ఎస్హెచ్ఓ మనోహర్ రావు తెలిపారు.

## దోమల నివారణకు ఆయిల్ బాల్స్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సూర్య ఎఫెక్ట్

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో దళిత కాలనీలో నిలువ ఉన్న మురికి గుంటలో గురువారం ఆయిల్ బాల్స్ ను వేశారు. ఈ ప్రాంతంలో మురికి నీరు భారీగా నిలిచిందని ఏఈ ఇటు వైపు ఒక సారి చూడండి అనే కథనానికి మంథని డీ.ఎల్.పీ.ఓ కొమ్మెర సతీష్ స్పందించారు. పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్‌ను ఆదేశించగా పంచాయతీ సిబ్బందితో అక్కడికి వెళ్లి దోమల నివారణకై ఆయిల్ బాల్స్ వేయించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మన్నాల రాణి,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎలక్షన్ బూత్ లెవెల్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య పాల్గొని మండలంలోని ఎలక్షన్ బూత్ లెవల్ అధికారులకు ఎలక్షన్ విధులకు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, కార్యాలయ సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి మంథని పట్టణ కమిటీల ఏర్పాటు

**సూర్య మంథని**



బిజెపి మంథని పట్టణ కమిటీలను ఏర్పాటు చేశారు. గురువారం మంథని పట్టణం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర శాఖ సూచన మేరకు జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ పట్టణ కమిటీలను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పట్టణ ఉపాధ్యక్షులుగా ఆకుల అరుణ్, దాసరి శ్రావణ్, బొల్లంపల్లి లక్ష్మణ్, శ్రీరామోజు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా సామల అశోక్, ఎడ్ల సాగర్, కార్యదర్శులుగా పార్వతీ విష్ణు, మాచిడి శ్రీధర్, వేల్పుల సత్యం, దూడపాక రోజా, కోశాధికారిగా వోడ్నాల శ్రీనివాస్, లను నియమించారు. నూతనంగా ఏర్పాటు అయిన కమిటీ సభ్యులు జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రభట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. మంథని పట్టణంలో ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేస్తూ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయబావుట ఎగరవేసేలా ముందుకు వెళ్తామని వారు తెలిపారు.

## ఇబ్బందులకు గురి చేస్తున్న ఆర్&బి అప్రోచ్ రోడ్లతో ప్రమాదాలు

- పట్టించుకోని అధికారులు

**సూర్య సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని ఆర్&బి ప్రధాన రహదారి పక్కనుండి గ్రామాలకు వెళ్తున్న అప్రోచ్ రోడ్లు ప్రయాణికులను, వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. సెంటినరీ కాలనీ నుండి పన్నూర్ X రోడ్డు వరకు ఆర్&బి శాఖ ఆధ్వర్యంలో తారు (బీటీ) రోడ్డు నిర్మాణం పూర్తయింది. కాగా ఈ తారు రోడ్డు పక్కన నుండి పలు గ్రామాలకు వెళ్లే అప్రోచ్ రోడ్లకు తారు వేయకపోవడంతో కంకర తేలింది. ప్రతినిత్యం వాహనదారులు ఆర్&బి రోడ్డు దిగే క్రమంలో ఈ కంకర మీది నుండి జారిపడుతున్నారు. ఆర్&బి అధికారులు మాత్రం తమకెందుకులే అని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలబడుతున్నాయి. ముఖ్యంగా సెంటినరీ కాలనీ లోని కల్వచర్ల దాటగానే స్పీడ్ బ్రేకర్ ప్రాంతముకు ఇరువైపుల కాలనీలోకి వెళ్లే రహదారికి, తెలంగాణ చౌరస్తాలో ఇరువైపుల కాలనీకి వెళ్లే రహదారిలో, మార్కెట్ చౌరస్తాలో ఇరువైపులకు వెళ్లే రహదారిలో, సింగరేణి నర్సరీ ప్రాంతంలో ఇరువైపులకు వెళ్లే రహదారిలో కంకర తేలి ప్రయాణికులు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. ఇప్పటికే చాలామంది ద్విచక్ర వాహనదారులు పడిపోయి తీవ్ర గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా ఆర్&బి అధికారులు స్పందించి దీనిపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# కరీంనగర్‌ను ఐకాన్ లాగా తీర్చిదిద్దండి

## - ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత చొరవ చూపండి

## - జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ బ్రాండ్ ఇమేజ్ ను మరింత పెంచాలని, తద్వారా కరీంనగర్ ను ఒక ఐకాన్ లాగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు జిల్లా కలెక్టర్ ను కోరారు. నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని, రాష్ట్రంలోనే కరీంనగర్ కు మంచి గుర్తింపు తీసుకు రావాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లతో వచ్చి గురువారం కరీంనగర్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతినీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. కరీంనగర్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై సుదీర్ఘంగా జిల్లా కలెక్టర్ తో చర్చించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.బైపాస్ రోడ్ లో ఉన్న డంపు యార్డు సమస్యను యుద్ధ ప్రాతిపదికన



పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నగరంలో ప్రజలు తాగునీటి నీటికి ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ప్రతి వార్డులో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం నేపథ్యంలో ఆయా కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అనేక ఏళ్ల నుంచి తీగలగుట్టపల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతున్నాయని దీంతో ఆసుపత్రులకు వచ్చే రోగులతో పాటు ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ కు రాజేందర్ రావు వివరించారు. గతంలో మున్సిపల్ లో పని చేసిన పలువురు కార్మికులను తొలగించారని వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని రాజేందర్ రావ్ జిల్లా కలెక్టర్ ను కోరారు. రాజేందర్ రావు చెప్పిన సమస్యలు పై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్ఫూర్తితో వినూతలమైన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని రాజేందర్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆర్ష మల్లేశం, వైద్యుల అంజన్ కుమార్, ఆకుల నరసన్న, భూమా గౌడ్, కట్ల సతీష్, పడిశెట్టి భూమయ్య, మూల రవీందర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, ముద్దసాని క్రాంతి, కామ్ రెడ్డి రామిరెడ్డి కంకణాల అనిల్ కొలగాని అనిల్ పంజాల శ్రీనివాస్ గౌడ్, పంజాల స్వామి గౌడ్, సాయినీ తిరుపతి గౌడ్ బట్టు వరప్రసాద్ పత్తెం మోహన్, పట్టెం లక్ష్మీనారాయణ, బండి సాయి కృష్ణ, కల్వాల రామచందర్, సరిల్ల రతన్ రాజు గండి శ్యామ్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే బహిరంగ సభకు కలిసి కట్టుగా తరలి వెళ్దాం

### - సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొనే బహిరంగ సభకు కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళాలని సుడా చైర్మన్ పిలుపునిచ్చారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి సెల్స్ అధ్యక్షులు డివిజన్ల అధ్యక్షులు సీనియర్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులమంతా కలిసి కట్టుగా ఈ బహిరంగ సభకు తరలి వెళ్ళాలని బహిరంగ సభలో నాయకులు ఇచ్చిన సందేశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.అందరం ఎవరికి వారు ఏర్పాట్లు చేసుకున్నా అందరం కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండే తరలి వెళ్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,సాయిని తిరుపతి,కాంరెడ్డి రాంరెడ్డి,పంజాల స్వామి గౌడ్,మూల జైపాల్,కల్వల రాంచందర్,ఎండి చాంద్, నేహాల్,రమణారెడ్డి,మేకల నర్సయ్య,దండి రవీందర్,వరాల నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ రిప్‌ల హక్కులను కాపాడాలి

### - బిఎంఎస్ఆర్ఏ రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్

**సూర్య కరీంనగర్**



మెడికల్ రిప్ ల హక్కులను కాపాడాలని బి.ఎం.ఎస్ ఆర్ ఏ రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ అన్నారు. భారతీయ మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ మెడికల్ రిప్ ల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి ,కేంద్ర మంత్రికి వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు.బిఎంఎస్ఆర్ ఏ కేంద్ర కమిటీ సూచించిన డిమాండ్ లను సంపూర్ణంగా వినతి పత్రంలో వివరించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రభుత్వ హాస్పిటల్ లో మెడికల్ రిప్రజెంటేటివ్స్ నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి 8 గంటల కచ్చితమైన పని విధానం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఫార్మా కంపెనీల ఆగడాలను అరికట్టే విధంగా చట్ట పరమైన నియమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు క్యాతం శ్రీనివాస్, మాదాసు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారు ఇంటికెళ్లి చెక్కులిచ్చిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి

**సూర్య గన్నేరువరం**



అనారోగ్య సమస్యల కారణంగా మంచానికే పరిమితమైన గన్నేరూవరం మండలం పార్వెళ్ల గ్రామానికి చెందిన యాళ్ల స్వామిరెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద రెండు బిల్లులకు గాను లక్షా 30వేల రూపాయలు మంజూరు కాగా, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి ఆ రెండు చెక్కులను అందజేశారు. గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 47 మందికి 16,29,500 రూపాయలు మంజూరు కాగా, వాటిని గురువారం గన్నేరువరం రైతు వేదికలో లబ్ధిదారులకు ఆయన చెక్కుల రూపంలో అందజేశారు. సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేస్తున్నపుడు యాళ్ల స్వామిరెడ్డి చెక్కుల కోసం రాలేకపోవడానికి గల కారణాలు తెలుసుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి అక్కడి నుంచి నేరుగా పార్వెళ్లలోని యాళ్ల స్వామిరెడ్డి ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎప్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ విషయంలో కొందరు అక్కసుతో పనిగట్టుకొని దుష్ప్రచారం కొనసాగిస్తున్నారన్నారు. ఈ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. చెక్కుల పంపిణీలో పారదర్శకత పాటిస్తున్నామని ఆయన చెప్పారు. గతంలో మాదిరిగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం నిరీక్షించాల్సిన పని లేదని, దరఖాస్తు చేసుకున్న తక్కువ సమయంలోనే ఆర్థిక సహాయాలు మంజూరవుతున్నాయని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా అదనపు సంచాలకుడు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి కిర్మణయి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి ,పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మాతంగి అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జూపాకలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో గురువారం జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగినట్లు ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జయపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరిత తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరమైన వారికి హైదరాబాద్ లో శస్త్ర చికిత్స చేయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఉచితంగా మందులను అందజేశారు.

## ఖర్గే సభకు భారీగా తరలి రావాలి

### - పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు

**సూర్య తిమ్మాపూర్**



జై బావు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరుకానున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీశ్రేణులను సన్నద్ధం చేయడం కోసం ఈ సభను నిర్వహిస్తున్నందున అందరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. క్షేత్ర స్థాయిల్లో పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలతో మల్లికార్జున ఖర్గే నేరుగా మాట్లాడుతారని, పార్టీని సంస్థగతంగా మరింత బలోపేతం చేసి, ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే విషయాలతోపాటు అందుకు తీసుకోవల్సిన చర్యలపై పార్టీ శ్రేణలకు ఖర్గే దిశా నిర్దేశం చేయనున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల తీరు తెన్నులపై పార్టీ శ్రేణులతో చర్చించడంతో పాటు, ప్రజా సంక్షేమ పథకాలను ఏ విధంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి తదితర అంశాలపై పార్టీ శ్రేణులకు సూచనలు, సలహాలు అందించనున్నట్లు తెలిపారు.

## మాజీ ఎంపి కెప్టెన్ కు విశాఖ శ్రీ శారదా పీఠ ఉత్సవాలకు ఆహ్వానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హైదరాబాద్ నగరం చందానగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశాఖపట్నం శ్రీ శారదా పీఠం ఆధ్వర్యంలో జూలై 10 నుండి సెప్టెంబర్ 7 వరకు జరిగే చాతుర్మాస్య దీక్ష ఉత్సవాల ఆహ్వానాన్ని శారదాపీఠ ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి మాజీ ఎంపి లక్ష్మీకాంతరావు – సరోజిని దేవి దంపతులకు గురువారం అందజేశారు. తమ నివాసానికి వచ్చిన స్వామి వారికి కెప్టెన్ దంపతులు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎంపి కెప్టెన్ తో పాటు మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్ దంపతులను చాతుర్మాస్య దీక్ష ఉత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలను స్వామి వారు అందజేశారు. ఈ సంద ర్భంగా స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి కెప్టెన్ దంపతులను ఆశీర్వదించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - డిప్యూటి డిఎం హెచ్ఓ డాక్టర్ చందు

**సూర్య, జమ్మికుంట రూరల్**




వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంగ్రపల్లి గ్రామంలో గల సాంఘిక, సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ చందు డిప్యూటి డిఎంహెచ్ఓ హుజురాబాద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 21 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ చందు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించారు. చేతుల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక పదార్థాలు తీసుకోవాలని అన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్తహీనత రాకుండా ఉంటుందని అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. అలాగే వసతి గృహంలోని వంట గదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ ఝాన్సీ, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిరా, సూపర్ వైజర్ కుసుమ కుమారి, పంచాయతి సెక్రెటరి రాము, ఏఎన్ఎం మనీ, ఆశా కార్యకర్తలు సంపూర్ణ, దీపిక, పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలి

## - డిటిఎఫ్ అధ్యక్షులు ఆవాల నరహరి

**సూర్య, ఇల్లందకుంట**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే పెండింగులో ఉన్న బిల్లులు అన్నింటిని మంజూరు చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఇల్లందకుంట మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిపిఎఫ్, సరెండర్ లీవు, టిఎస్ జిఎల్ఐ, ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొదలగు పెండింగ్ బిల్లులన్నింటిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంట జోన్ కన్వీనర్ ఎబూసి శ్రీనివాస్ మాట్లాడుతూ



పాఠశాల విద్యారంగంలో అన్ని స్థాయిల్లో ఖాళీగా ఉన్న జిల్లా విద్యాధికారులు, ఉపవిద్యాధికారులు, మండల విద్యాధికారుల పోస్టులతో పాటు ఉపాధ్యాయుల, పర్యవేక్షక పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని, డైట్, బిఇడి కళాశాలలో లెక్చరర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అన్నారు. మండల అధ్యక్షులు సార్ల సంపత్ మాట్లాడుతూ డిఎలు, పిఆర్సీ సుధీర్ఘ కాలం పెండింగ్ లో పెట్టడం సరికాదని ,ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరుగుతున్న జీవన వ్యయాలకనుగుణంగా ఎప్పటికప్పుడు డిఎలు, వేతన సవరణ ఏలాంటి జాప్యం లేకుండా ఇవ్వాలని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్. వేణు మమాట్లాడుతూ వర్క్ అడ్జస్ట్ మెంట్ ఉత్తర్వులను సవరించాలని, ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండాలని, వర్క్ అడ్జస్ట్ మెంట్ గడువును ఆగస్టు 31 వరకు పొడిగించాలని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, జోన్ కన్వీనర్ ఏబూసీ శ్రీనివాస్,డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు సార్ల సంపత్, ప్రధాన కార్యదర్శి సిహెచ్. వేణు, రాష్ట్ర కౌన్సిలర్ ఎ%శ%. సదానందం, ప్రకాష్ , సమ్మిరెడ్డి , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు సేవ చేయడమే పిఎంకె ఫౌండేషన్ లక్ష్యం

**సూర్య, జమ్మికుంట రూరల్**



అనాధలకు, అభాగ్యులకు, పేద పిల్లలకు సేవ చేయాలనే లక్ష్యం, సంకల్పంతోనే పిఎంకె ఫౌండేషన్ స్థాపించామని పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ తెలిపారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేకమైన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారికి అండగా మేమున్నామని అభయహస్తం అందిస్తున్నారు పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు. గతంలో పాఠశాలలో ఇదే తరహాలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించడం జరిగిందని, పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన చిన్నారులకు చేయూతనందిస్తున్న పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులను ప్రధానోపాధ్యాయులు దెబ్బట రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం నాయక్, ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, బండారి శ్రీనివాస్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బస్సుల ఫిట్ నెస్ లను తనిఖీలు చేయాలి

## - ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల, కళాశాల బస్సులను తనిఖీలు చేసి ఫిట్ నెస్ లేని బస్సు లను సీజ్ చేయాలని, స్పెషల్ డ్రైవ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు హుజురాబాద్ ఎంవిఐ కంచె వేణుకి గురువారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంమైన నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీలు చేయాలని, అలాగే ప్రతి బస్సుకు రవాణా శాఖ నిబంధనల ప్రకారం ఉండాలని అన్నారు. కొన్ని వాహనాలు ఫిట్ నెస్ లేకుండా తిరుగుతున్నాయని, వెంటనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, అలాగే బస్సుల పత్రాలను, డ్రైవర్ సామర్థ్యాలను, డ్రైవర్ లైసెన్స్ లను పరిశీలించాలని, నిబంధనలు పాటించని, ఫిట్ నెస్ సర్టిఫికెట్స్ లేనటువంటి ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకొని బస్సులను సీజ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గణేష్, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# CEIR టెక్నాలజీతో ఫోన్‌ను బాధితుడికి అందజేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కనుగొని బాధితుడికి అందజేసి తమ సేవానిరతిని చాటుకున్నారు. సప్తగిరి కాలనీకి చెందిన అబ్దుల్ రెహమాన్ తన ఫోన్‌ను 2024, సెప్టెంబర్ 2వ తేదీన నగునూరులో పోగొట్టుకున్నారు. వెంటనే ఆయన రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన రూరల్ పోలీసులు, CEIR (Central Equipment Identity Register) టెక్నాలజీని ఉపయోగించి ఫోన్ ఆచూకీని గుర్తించేందుకు కృషి చేశారు. ఈ టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న ఫోన్ కశ్మీర్ గడ్డలో ఉన్నట్లు గుర్తించారు. ఫోన్ ఉన్న ప్రదేశాన్ని పక్కాగా గుర్తించిన పోలీసులు, దానిని తిరిగి పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.గురువారం రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి పోగొట్టుకున్న ఆ ఫోన్‌ను దాని యజమాని అబ్దుల్ రెహమాన్‌కు తిరిగి అప్పగించారు. తన ఫోన్ తిరిగి లభించినందుకు అబ్దుల్ రెహమాన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫోన్‌ను ట్రేస్ చేయడంలో విశేష కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ ఏ. నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, కరీంనగర్**




మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదినమ్ సందర్భంగా తెలంగాణ చౌక్ లో బిఆర్ఎస్ యువజన విభాగం విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కొత్తపెల్లి మండలం మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ గారు బర్త్ డే కేకులు కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తిరుపతినాయక్ మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడు అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పోనుకుంటే దానికి ఆకర్షితుడైన రవీందర్ రెడ్డి కెసిఆర్ కి అడుగులో మాడుగై తెలంగాణ ఉద్యమమే ధ్యేయంగా విద్యార్థి ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అనేక లాఠీ దెబ్బలకు జైలుకు జీవితాన్ని గడిపి కరీంనగర్ జిల్లాలో తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలబడ్డాడని కొనియాడారు. బర్త్ డే సెలబ్రేషన్ తర్వాత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ ధ్యావ మధుసూదన్ రెడ్డి నేతి కుంట హరీష్ రాజు ఆంజనేయులు సందమళ్ళ రవి వర్మ వెల్మ నవీన్ రెడ్డి, జీవన్, గుర్రాల విజయభాస్కర్ రెడ్డి, శ్రావణ్, కంది అనిల్, ప్రకాష్ రెడ్డి,గంగారెడ్డి, సంతోష్ రెడ్డి,వినయ్, కోలా శీను, దుర్శెటి సతీష్, నీలం విదీష్ కోల తిలక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# హలో నిరుద్యోగి - చలో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు

## - డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

**సూర్య, కరీంనగర్ టౌన్**



జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకాలను ఉద్యోగ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని చలో సెక్రటేరియట్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి తెలిపారు. స్థానిక డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు జూలై 4 రేపు జరిగే చలో సెక్రటేరియట్ను ముప్పటికి విజయవంతం చేయాలని పిలుపునిస్తూ. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేష్ పటేల్, తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల ఉద్యోగాలను ఒకేసారి జంబో నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. 4000 చొప్పున అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన వారికి రాజీవ్ యువ వికాస్ పథకం జూన్ రెండున ఎంపిక పత్రాలను అందజేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. యువతకు రాష్ట్ర ప్రభుత్వము ఓటు బ్యాంకింగ్ ఉపయోగిస్తున్నారు తప్ప ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీలను నెరవేర్చాలని చలో సెక్రటేరియట్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిలాష్ రాజేష్ నితీష్ రాణా ప్రతాప్ మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా క్రాంతి కుమార్ బాధ్యతల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల నూతన ఎస్సైగా ఎం. క్రాంతి కుమార్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకై కృషి చేస్తామని, అసాంఘిక కార్యక్రమాలు, మత్తు పదార్థాలు, జూదం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాబోయేకాలంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ప్రజలు సోదర భావంతో మేదలాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, అత్యవసర సమయంలో 100 కి ఫోన్ చేయాలని, ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# నూతన ఎస్సైగా వేముల లక్ష్మణ్ బాధ్యతల స్వీకరణ

**సూర్య, వీర్నపల్లి**




వీర్నపల్లి మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వేముల లక్ష్మణ్ మర్యాద పూర్వకముగా కలిసిన యుమెన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ వీర్నపల్లి మండల హ్యూమన్ రైట్స్ ఇన్చార్జి పార్మాల మల్లేశం యాదవ్,సభ్యులు దేశరాజ్ సత్తయ్య ,ఆకుల మహేందర్, దయ్యాల అంజి ,దేశరాజు నరేందర్, నేరెళ్ల ముత్యం, సతీష్, వంశీ, కలిసి శాలువాతో సన్మానించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - అవగాహన కల్పిస్తున్న ఎస్సై వేముల లక్ష్మణ్

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వేముల లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు పట్ల ట్రాఫిక్ నియమాల పట్ల మైనర్ డ్రైవింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై వేముల లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ విపరీతంగా పెరిగిందని, పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగా ఉందని చెప్పారు. 2019 సంవత్సరం నుంచి పోల్చుకుంటే ప్రస్తుతం క్రైమ్ రేటు 60 శాతా నికి పైగా పెరిగిందన్నారు. ప్రతీ ఒక్కరు అప్ర మత్తతతో ఉండాలని, కొత్త వ్యక్తులు ఎవరు ఫోన్ చేసినా వారికి వ్యక్తిగత విషయాలు చెప్పరాదని తెలిపారు. అదేవిధంగా పిల్లలకు రాత్రి పూట ఎక్కువ సమయం పెద్ద ఫోన్లు ఇవ్వరాదని సూచించారు. ప్రతి ఒక్కరు హెల్ప్‌లైన్ 100ను వినియోగించుకోవాలని, అదేవిధంగా ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే గోల్డెన్ అవర్‌లోనే 1930కు ఫోన్ చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలి వాహనాలను వండి పెట్టేటప్పుడు వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ వెంట ఉంచుకోవాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏనుగు జన్మదిన సందర్భంగా సరుకులు పంపిణీ

**సూర్య, చొప్పదండి**

ఆర్నకొండలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.గట్టు రవి, బాబు, చోటు బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఆర్నకొండ గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు దేవాలయాల అభివృద్ధికి పెద్ద పేట

**- ఒకే రోజు నాలుగు దేవాలయాలకు రూ: 95 లక్షల మంజూరు పత్రాల అందజేత**

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**సూర్య - కథలాపూర్**

ప్రజా సంక్షేమంతో పాటు దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సిరికొండ గ్రామంలో గురువారం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో రూ:50 లక్షలు,శ్రీ రాజ రాజేశ్వరీ స్వామి దేవాలయంకు రూ: 50 లక్ష లు , మరో రెండు దేవాలయాలకు రూ 95 లక్షల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. అమ్మవార్ల దీవెనలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయాల నిర్వాహకులు దొమ్మాటి ఆనంద్ గౌడ్ ,శంకరయ్య,అర్జున్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పూంద్ర నారాయణ రెడ్డి, తొట్ల అంజయ్య,అజీమ్,నాగరాజు, అల్లకొండ లింగంగౌడ్, వేగ్యారపు శ్రీహరి, గోపిడి ధనంజయ రెడ్డి, ఆకుల సంతోష్, అంబటి రాధ కృష్ణ, వెలిచాల సత్యనారాయణ, జవ్వాజి రవి, మ్యాదరవేని రాజు , రెహన్,ముద్రకోలా అనిల్, నల్ల రంజిత్, న్యావనంది శేఖర్, వర్ధి నేని లింగా రావు తదితరులు ఉన్నారు.

## హజరత్ బాబా సమాధిని తొలగించాలి

**- మారవేని రంజిత్ కుమార్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో గల హజరత్ బాబా సమాధిని తొలగించాలని మారవేని రంజిత్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపారు.ఈ సందర్భంగా ఆయన సిరిసిల్ల ప్రధాన పోస్ట్ ఆఫీస్ లో వినతి పత్రాలను పోస్ట్ చేశారు.మారవిని రంజిత్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర శివలింగంపై మూత్ర విసర్జన చేసిన హజరత్ బాబా సమాధిని దేవాలయ ప్రాంగణంలో ఉంచడం హిందూ ధర్మాన్ని కించపరచే చర్య అని అన్నారు.ఇలాంటి వ్యక్తి సమాధి చుట్టూ మజార్ ధోరణిలో ప్రార్థనలు, మతపరమైన నినాదాలు జరుగుతుండటం ఆలయ ఆగమ నియమాలకు విరుద్ధమని,హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు.దేవాలయ ప్రాంగణంలో అప్రామాణిక నిర్మాణాలు మతసామరస్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు .ఖురాన్ ప్రకారమే అల్లా ఒక్కడే దేవుడని చెప్పబడిన తరుణంలో ముస్లింలే ఇటువంటి మజార్ నిర్మాణాలను సమర్థించలేరు. కనుక మతాల మధ్య బాహ్య ఉద్రేకాలకు తావివ్వకుండా,మతాల గౌరవాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని రంజిత్ కుమార్ కోరారు.ఆలయ పరిసరాల్లో ఉన్న ఈ సమాధిని ఇతర అనుకూల ప్రదేశానికి తరలించి,ఆ ప్రాంతాన్ని పూర్తిగా హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి కోరారు.

## గడ్డి మందు తాగిన వివాహిత మృతి.

**సూర్య. ఇల్లంతకుంట.**

మండలం లోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన శైలజ అనే వివాహిత గడ్డి మందు తాగి ఆత్మ హత్య కు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.మృతురాలు శైలజ కుటుంబ కలహాల నేపథ్యంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆమెను ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఆమె మృతి చెందింది. శైలజకు 17 ఏళ్ల కొడుకు ఆర్యన్స్ వున్నట్లు తెలిపారు.మృతికి గల కారణాలు తెలియాల్సి వుంది. మృతి పై ఎలాంటి పిర్యాదు అందలేదని ఎస్సై సిరిసిల్ల అశోక్ చెప్పాడు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన దండి శ్రీనివాస్ 40 అనే వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాలపాడినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.ఆయన కధనం ప్రకారం శ్రీనివాస్ పెళ్లి అయి గతంలో విడాకులు అయినట్లు, అప్పటినుండీ గత 13 సం.లుగా చీర్లవంచ గ్రామంలో తన అక్క వద్ద ఉంటున్నాడు. అతనికి కళ్ళు సరిగ్గా కనిపించవు, ఒంటరితనంతో ఏ పని చేయకుండా ఉంటున్నాడు. గత రెండు రోజుల క్రితం తన సొంత గ్రామం గాలిపల్లికి తన అన్న వద్దకు వచ్చాడని,బుధవారం రాత్రి అందరూ నిద్రించిన తర్వాత జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని సోదరుడు దండి ఎల్లయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణం లోని కేశవ నగర్ కు చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి గ్రామ దేవతలైన పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా మహిళలు ఇంటి వద్ద అమ్మవారికి బోనాలను వండుకొని ఊరేగింపుగా డబ్బు చప్పుల మధ్య తీసుకువచ్చి ఆలయం వద్ద అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు తమ పిల్లా పాపలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ధ్యావతీ పూజారులు నిర్వహించిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మహిళలు,నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన ప్రధానోపాధ్యాయుడు

**సూర్య ధర్మారం**



ప్రభుత్వ పాఠాశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి విధర్థులను ప్రభుత్వ పాఠాశాలకు వచ్చేలా ఓ ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులను ప్రోత్సాహస్తున్నాడు. వివరాల్లోకి వెళితే ధర్మారం మండలం లోని కటికేనాపెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ మోతిలాల్ నాయక్ పాఠశాల లో 3వ,తరగతి చదువుతున్న పి .స్వస్తిక మరియు 5వ,తరగతి చదువుతున్న ఎం .రామ్ చరణ్ ఇంటి నుండి పాఠశాలకు దూరం ఉన్నప్పటికి క్రమం తప్పకుండ పాఠ శాల కు వస్తు చదువులో చక్కటి నైపుణ్యాన్ని చూపిస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఒక్కొక్కరికి 2000రూపాయలు చొప్పన ఇద్దరికి 4000రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## అంతర్జాతీయ క్రీడాకారుడిని సన్మానించిన ఆర్టీసీ అధికారులు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జోనల్ వర్క్ షాప్, కరీం నగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాలో మన్, వర్క్ షాప్ మేనేజర్ ప్రణీత్, ఎం ఎఫ్ లు సురేందర్, నందు, టైర్ రిట్రెడింగ్ సెక్షన్ ఎం.ఎఫ్ అలాగే స్టోర్ ఆఫీసర్ అందరు ఆఫీసర్లు, అందరి ఆల్ ఎంప్లాయిస్ ఈ కార్యక్రమంలో తోటి ఎంప్లాయిస్ అందరూ పాల్గొని అంతర్జాతీయ క్రీడాకారునిగా గుర్తించి కూన కిషన్ మెకానిక్ గా పని చేస్తున్న మంచి పేరు తీసుకొస్తున్నావని కొనియాడుతూ ఆఫీసర్స్ అందరూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**సూర్య గన్నేరువరం**



మండలంలోని జంగపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపించిన మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి 11వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీనాథ్ రెడ్డికి సన్మానంశాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కోలు వెంకట్, బుర్ర కనకయ్య మాజీ ఎంపిటిసి అటికం రాజేశం గౌడ్ రజక సంఘం అధ్యక్షుడు వర్కోలు సమ్మయ్య పాలకేంద్రం చైర్మన్ వర్కోలు సంతు హనుమాన్ల శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గన్నేరువరం గుంటుక లింగయ్య పాల్గొన్నారు.

## మానవుని మనుగడకు అతిముఖ్యమైనవి చెట్లు

**- ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి ఎంపిడివో స్వరూప**

**సూర్య కొడిమ్యాల**



భూమి పై మానవ మనుగడ సజావుగా సాగాలంటే ప్రతి ఒక్కరు చెట్లు నాటలని వాటిని సంరక్షించు కోవాలని తద్వారా వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని ఎం పీ డి వో స్వరూప తెలిపారు వన మహోత్సవం లో భాగంగా గురువారం కొడిమ్యాల మోడల్ స్కూల్, పూడూర్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో ఎం పీ డి వో స్వరూప చెట్లు నాటి కార్యక్రమం లో చెట్లు మానవునికి అవసరం గురించి తగు సూచనలు తెలిపరు.ఈ కార్యక్రమంలో పూడూర్ స్కూల్ ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఎంఈఓ , ఏపీఓ , టెక్నికల్ అసిస్టెంట్ , పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు

## హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని బోర్నపల్లి,ఇటిక్యాల గ్రామాలలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రాయికల్ మండల బొర్నపల్లి గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇటిక్యాల గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి,వేగమాంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఈ పి ఆర్ ఓ లక్ష్మణరావు, రాయికల్ తహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**సూర్య గంగాధర**



గంగాధర మండలం మధుర నగర్ గ్రామ శివారులోని ఫంక్షన్ హాల్ దగ్గర ద్విచక్ర వాహనం ను ఆర్టీసీ బస్సు డీ కొనగా ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. వివరాల ప్రకారం కోనాపూర్ గ్రామం, సారంగాపూర్ మండలం జగిత్యాల జిల్లాకు చెందిన వేముల రవి తండ్రి లచ్చం, వయసు 42 సంవత్సరాలు అనే వ్యక్తి తన కొడుకు తన తమ్ముడు తో కలిసి కరీంనగర్ నుండి జగిత్యాల వైపు ద్విచక్ర వాహనం (టీస్ 21ఏఫ్ 0742) పై వెళ్తుండగా మార్గమధ్యలో మధురానగర్ శివారులో శుభమస్తు ఫంక్షన్ హాల్ దగ్గర కరీంనగర్2 డిపో కి చెందిన ఎలక్ట్రిక్ బస్సు (టీజీ 02టీ 1770) నంబర్ గా గల బస్సు కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వెళ్తూ ద్విచక్ర వాహనాన్ని సైడ్ నుండి ఢీకొట్టగా బైక్ పైన ఉన్న ముగ్గురు వ్యక్తులు కింద పడగా వెనకాల కూర్చున్న రవికి తీవ్ర రక్త గాయాలు అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 2న మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి వేముల లచ్చం ఫిర్యాదు చేయగా బస్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బిజెపి వైపే తెలంగాణ ప్రజల మొగ్గు

## - కాంగ్రెస్ బిఆర్ఎస్ లను నమ్మే పరిస్థితి లేదు - నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో విజయదుందుభి మోగించి, పాగా వేస్తుందని పెద్దపల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు, మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహ స్వామి ఆలయ ప్రాంగణంలో మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఇతర రాష్ట్రాలలో బిజెపి చేస్తున్న అభివృద్ధి పనుల వైపు తెలంగాణ ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. ఇటీవలే నూతనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్ర రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నేతృత్వంలో తెలంగాణలో బిజెపి పార్టీ బలోపేతం అవుతుంది అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ పూర్తిస్థాయిలో గెలిచేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సునీల్ రెడ్డి అన్నారు. గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను మోడీ చేస్తున్న ప్రజా ఉపయోగకరమైన పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి రాము, మట్ట శంకర్, జంగేపల్లి అజయ్, మల్లారపు అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



### కమాన్ పూర్ మండల బిజెపి కమిటీ నాయకులు వీరే...

కమాన్ పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా కొయ్యడ సతీష్ గతంలోనే నియమించగా ప్రస్తుతం కమిటీ ఇలా ఉంది. ఉపాధ్యక్షులుగా బర్ల సదానందం (జూలపల్లి) బుద్దార్తి శ్రీనివాస్( నాగారం), కొమ్ము శ్రీనివాస్ ( కమాన్ పూర్), పిల్లి చంద్రయ్య ( గుండారం), ప్రధాన కార్యదర్శులుగా పంతకాని విశ్వతేజ ( నాగారం), పెద్దపల్లి శ్యాంసుందర్ (కమాన్ పూర్), కార్యదర్శులుగా మూర ప్రశాంత్ ఇరుగు (సిద్దిపల్లె ),ఇరుగు రాళ్ల శ్రీనివాస్ (జూలపల్లి),అగ్గి శ్రావణ్( పేరపల్లి)ని నియమించారు. ఈ కమిటీని చందుపట్ల సునీల్ రెడ్డి ప్రకటించారు. మరిన్ని కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.




## జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు

### - కమిషనర్లు హరిపచౌరి, డా: కె.గోవర్ధన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు హరిపచౌరి, డా: కె.గోవర్ధన్ లు అన్నారు. గురువారం సెంటినరీ కాలనీ లోని జీఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు , ఉద్యోగులతో ప్రయాస్ పై అవగాహ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా కమిషనర్ ఎన్ సి డబ్ల్యు ఎ ఉద్యోగుల పదకొండవ వేజ్ బోర్డ్ కు సంబంధించిన 228 పిపిఓ ఆర్డర్స్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కు అందజేశారు. ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి మాట్లాడుతూ సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.సిఎంపిఎఫ్ బెనిఫిట్స్ కు అర్హులు, పెన్షన్, రివైజ్డ్ పెన్షన్ పట్ల అవగాహన కల్పించారు.ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలనీ చెప్పారు. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం తో పనిచేయాలని, ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్టేటుజియం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సీనియర్ పిఓ వి.రాజేశం, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శిరీష, సిఎంపిఎఫ్ సిబ్బంది భారతి, కామేశ్వర రావు, అనిత, లలిత తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా వేముల లక్ష్మణ్ బాధ్యతల స్వీకరణ

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వేముల లక్ష్మణ్ మర్యాద పూర్వకముగా కలిసిన యుమెన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ వీర్నపల్లి మండల హ్యూమన్ రైట్స్ ఇన్చార్జి ఫార్యాల మల్లేశం యాదవ్,సభ్యులు దేశరాజ్ సత్తయ్య ,ఆకుల మహేందర్, దయ్యాల అంజి ,దేశరాజు నరేందర్, నేరెళ్ల ముత్యం, సతీష్, వంశీ, కలిసి శాలువాతో సన్మానించారు.

## అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణానికి జంగా ప్రభాకర్ రెడ్డి 2 లక్షల విరాళం.

### - అభినందనలు తెలిపిన అయ్యప్ప స్వామి భక్తులు.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం కోసం కాంట్రాక్టర్ జంగ ప్రభాకర్ రెడ్డి దంపతులు గురువారం రూ 2 లక్షల విరాళం అందజేయగా అయ్యప్ప స్వామి భక్తులు దాతను అభినందించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ప్రస్తుతం హనుమకొండలో నివాసం ఉంటున్న జంగా ప్రభాకర్ రెడ్డి-నర్మదా దంపతులు అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం కోసం రూ 2 రెండు లక్షల 16 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చారు. అందులో భాగంగా మొదటి విడతగా ఒక లక్ష 66 వేల రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. మిగతా రూపాయలు త్వరలోనే కమిటీకి అందజేయనున్నట్లు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సామాన్య రైతు కుటుంబం నుండి అంచలంచెలుగా ఉన్నత స్థానానికి చేరుకున్న జంగ ప్రభాకర్ రెడ్డి గత కొంతకాలంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తన సొంత గ్రామము మొట్లపెల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతుగా ఆర్థిక సాయం అందిస్తూ ముందుకు పోతున్నారు. ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందిస్తూ తన వంతు పాత్ర పోషిస్తున్నారు. అదే కాకుండా ఆపదలో ఉన్నవారు అతనిని సంప్రదిస్తే వెంటనే స్పందించి తోచిన సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. గ్రామం తో పాటు మండలంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న జంగ ప్రభాకర్ రెడ్డి దంపతులను పలువురు అభినందిస్తున్నారు.

## హలో నిరుద్యోగి - చలో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు

### - డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

**సూర్య, కరీంనగర్ టౌన్**

జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకాలను ఉద్యోగ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని చలో సెక్రటేరియట్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి తెలిపారు. స్థానిక డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు జులై 4 రేపు జరిగే చలో సెక్రటేరియట్ను ముప్పటికి విజయవంతం చేయాలని పిలుపునిస్తూ. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేష్ పటేల్, తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల ఉద్యోగాలను ఒకేసారి జంబో నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. 4000 చొప్పున అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన వారికి రాజీవ్ యువ వికాస్ పథకం జూన్ రెండున ఎంపిక పత్రాలను అందజేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. యువతకు రాష్ట్ర ప్రభుత్వము ఓటు బ్యాంకింగ్ ఉపయోగిస్తున్నారు



## ఆపదలో ఆదుకోవడం మన అందరి విధి

### - ఛత్రపతి శివాజీ యువసేన 86,000/- ఆర్థిక సాయం

### - ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగిపల్లి సతీష్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆపదలో ఆదుకునే బాధ్యత మనందరిపై ఉందని ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు జంగేపల్లి సతీష్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి హనుమాన్ నగర్ కు చెందిన నగునూరి అనిల్ కి అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చేరగా, మెదడులో రక్తం గడ్డ కట్టినది అని చికిత్స నిమిత్తం 4 లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుంది అని వైద్యులు చెప్పారు. అప్పటికే 2 లక్షల వరకు అప్పు చేసి వైద్యం చేయించిన వారి తల్లితండ్రులు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కాగా, వారి పరిస్థితి కి చలించిన ఛత్రపతి శివాజీ యువసేన తరుపున వారు, మనిషికి మనిషి సాయంగా మానవత్వాన్ని బ్రతికించండి అంటూ... కార్యకర్తలు , మిత్రులు , కమాన్ పూర్ ప్రజలు , సోషల్ మీడియా ద్వారా అందరూ కలిసి జమ చేసిన రూపాయలు 86,000/- (ఎనభై ఆరు వెయ్యి) లను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగపెల్లి సతీష్ మాట్లాడుతూ పది, యాభై, వంద, వెయ్యి ఇలా సహాయం చేసిన ప్రతి ఒక్కరూ మనసుల్లో మానవత్వం ఇంకా బ్రతికే ఉందని వారు నిరూపిస్తున్నారు అని, ఇలాగే ఇలాంటి సహాయ కార్యక్రమాలు మును ముందు కూడా కొనసాగుతయని, సాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. , ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మచ్చగిరి రాము, , ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్ , నాయకులు గన్నవరపు రవి, మల్యాల శేఖర్, మోర ప్రశాంత్, జంగపెల్లి శ్రీనివాస్, రవి, మాదూరి చందు, కోలేటి సతీష్, మెరుగు కుమార్, కమ్మగోని అనిల్, తుండ్ల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, గుంజపడుగు రాజు , నరేష్, తదితరులు పాల్గొన్నారు.




## బి ఎల్ ఓ లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి

### - మంథని ఆర్డిఓ సురేష్.

**సూర్య, సెంటినరీ కాలనీ**

బి ఎల్ ఓ లు తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని మంథని ఆర్డిఓ సురేష్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామంలో గల రైతు వేదికలో తహసీల్దార్ ముస్త్యాల వాసంతి ఆధ్వర్యంలో బి ఎల్ వో లకు ఒకరోజు శిక్షణను మాస్టర్ ట్రైనర్ మెరుగు రాజమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సురేష్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బిఎల్వోలకు ఈ నెల మూడో తేదీ నుండి 17వ తేదీ వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేయాలని అలాగే ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే వారి పేరును తొలగించాలని పేర్కొన్నారు. ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి పేర్లను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహించి వారి వివరాలను సేకరించాలని ఎవరైనా నమోదు గాని వ్యక్తులు ఉంటే వారి పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా క్రాంతి కుమార్ బాధ్యతల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల నూతన ఎస్సైగా ఎం. క్రాంతి కుమార్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకై కృషి చేస్తామని, అసాంఘిక కార్యక్రమాలు, మత్తు పదార్థాలు, జూదం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాబోకాలంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ప్రజలు సోదర భావంతో మెదలాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, అత్యవసర సమయంలో 100 కి ఫోన్ చేయాలని, ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.